RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 181, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 11 - అక్టోబర్ - 2025 , వెల రూ.5/-

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై పిటిషన్లు.. కేంద్రానికి 'సుప్రీం' కీలక ఆదేశాలు..!




ఢిల్లీ: జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర హోదా అంశంపై దాఖలైన పిటిషన్లపై స్పందన చెప్పాలంటూ కేంద్రానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది.

## వయనాడ్ బాధితుల కోసం నిధులు విడుదల చేయాలి




న్యూఢిల్లీ : వయనాడ్ విపత్తు బాధితుల పునరావాసం కోసం ఒకేసారి మొత్తంగా నిధులను విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు, అభివృద్ధిని బలోపేతం చేసేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం,

## త్వరలో దేశవ్యాప్తంగా 'సర్'.. త్వరలో ఏ రాష్ట్రాల్లో జరుగుతుందంటే..?




ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ దశలవారీగా ప్రారంభించే అవకాశం ఉన్నది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఈసీ అధికారులు తెలిపారు. స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరుగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్ ఉండదని పేర్కొన్నారు.




## బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- రూ.750 కోట్ల భూమి కబ్జా యత్నం భగ్నం
- 5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసిన పార్థసారథి అనే వ్యక్తి
- స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసిన హైడ్రా

## రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్‌దే ప్రధాన పాత్ర

రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది

దేశంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ

తెలంగాణ 15వ ప్రాపర్టీ షో"ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు




హైదరాబాద్: రియల్ ఎస్టేట్ రంగం తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైటెక్స్ నిర్వంహించిన "నారెడ్కో తెలంగాణ 15వ ప్రాపర్టీ షో"ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక,

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపిక చేసిన సీఎం రేవంత్

- ముందుగానే సంకేతాలు పంపిన రేవంత్
- నలుగురు అభ్యర్థుల పేర్లను అధిష్టానానికి పంపింది.
- చివరకు నవీన్ యాదవ్ ఖరారయ్యారు.
- జూబ్లిహిల్స్ లో మైనార్టీ ఓటర్లే కీలకం
- నవీన్ యాదవ్ అభ్యర్థిత్వానికి ప్రధానంగా మజ్లిస్ నుంచి మద్దతు లభించింది




హైదరాబాద్: రాజకీయం అంటేనే చాలా చిత్రంగా ఉంటుంది. అందులోనే అనేక రకాల అంశాలు మిళితమై ఉంటాయి. కానీ ఎవరికి నచ్చింది వారు చేసుకుంటూ దానికి రాజకీయం అనే పేరు తగిలిస్తారు. విలువలతో కూడిన నైతిక రాజకీయాలు, కుటిల వ్యూహాలు, కుతంత్రాలు, వెన్నుపోట్లు.. ఇలా రాజకీయాల్లో అనేక రకాలుంటాయి. అందుకే రాజకీయాన్ని పరిశీలిస్తుండాలికానీ అందులోని లోతుల్లోకి వెళ్లకూడదు. ఇదంతా ఎందుకంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థికి సంబంధించిన రాజకీయం ఎలా ఉంటుంది అనే విషయం తెలుసుకోవడానికి. నవీన్ యాదవ్ 2014 ఎన్నికల్లో మజ్లిస్ తరఫున జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు 80వేలు ఉన్నాయి. అవన్నీ గుంపగుత్తగా మజ్లిస్ కే పడతాయనే విషయం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న నవీన్ యాదవ్ కు నియోజకవర్గంలో పనిచేసుకోమని ఉప ఎన్నిక ఖరారైనప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకేతాలు పంపించారు. ఆయన పనిచేసుకుంటూ వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి తరఫున దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పోటీచేస్తున్నారు. సానుభూతి పవనాలు ఉంటాయని తెలిసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికల బరిలోకి దిగడానికే నిర్ణయించుకొని నలుగురు అభ్యర్థుల పేర్లను అధిష్టానానికి పంపింది. చివరకు నవీన్ యాదవ్ ఖరారయ్యారు. నవీన్ మాత్రమే పోటీచేయాలని మజ్లిస్ కాంగ్రెస్ ను కోరింది. పాతబస్తీలో తమ జోలికి రాకుండా ఉంటే ఇక్కడ మద్దతిస్తామని చెప్పింది. నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ లో ఉన్న మైనార్టీల ఓట్లన్నీ పడటంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఓట్లు పడతాయి. కమ్మ సామాజికవర్గం

## డెయిరీ ఫార్మ్‌లో 'అలియా భట్'.. ఆశ్చర్యపోయిన ప్రియాంక గాంధీ

కేరళలోని వయనాడ్‌లో ఓ డెయిరీ ఫార్మ్‌ను సందర్శించిన ఎంపీ ప్రియాంక గాంధీ

'అలియా భట్' పేరున్న ఆవుతో సరదాగా గడిపిన వైనం

నెల రోజుల దూడకు 'మరియా' అని పేరు పెట్టిన ప్రియాంక

పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా

రైతుల కష్టాలను సంబంధిత మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్తానని హామీ







## బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణకు మళ్లీ భారీ వర్ష సూచన

బంగాళాఖాతంలో బలపడుతున్న ఉపరితల ఆవర్తనం




## ఆర్ఎస్ఎస్-బిజెపిలవి ఫ్యూడల్ మనస్తత్వాలు : ఖర్గే

న్యూఢిల్లీ : తాజాగా కుల వేధింపుల వల్ల హర్యానా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనని తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య పాల్పడ్డారు. ఇటీవలి కాలంలో దళితులపై జరిగిన దాడుల ఘటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ప్రధాని మోడీ హయాంలో దళితులు, ఆదివాసీలపై నేరాలు పెరిగిపోతున్నాయని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. సిజెఐపై చెప్పును విసరబోయిన ఘటన కానీ, రాయబరేలీలో దొంగ అనుకుని దళిత వ్యక్తిని కొట్టి చంపిన ఘటన కానీ,

## తెలంగాణలో డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు




కుంకటి వెంకటయ్య, మొగిలిచర్ల వెంకట్రాజు, తోడెం గంగ లొంగిపోయినట్లు డీజీపీ వెల్లడి

సైద్ధాంతిక విభేదాల కారణంగా పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ

ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొగిపోయారని వెల్లడి

# విశాఖ ఇక మినీ ముంబై... ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

★ రూ. 1,14,824 కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!

- ★ విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
- ★ గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం
- ★ అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- ★ పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ★ ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ






అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1,14,824 కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు. విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది... పాత విధానంలోనే కొనసాగించాలి: షర్మిల




- ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల
- ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారని విమర్శలు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్

అమరావతి: రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి

## వైసీపీలోకి కీలక నేత రీ ఎంట్రీ - మారుతున్న లెక్కలు..!?




వైసీపీ లక్ష్యంగా కూటమి పార్టీలు నిర్ణయాలు తీసుకుంటుంది

2024 ఎన్నికల వేళ వైసీపీని వీడిన నేతల్లో కొందరు ఇప్పుడు తిరిగి రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు.

అమరావతి: ఏపీ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కూటమి పార్టీలు వైసీపీ లక్ష్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం లక్ష్యంగా మాజీ సీఎం జగన్ పోరుబాట ప్రారంభించారు. క్షేత్ర స్థాయిలో మారుతున్న పరిస్థితులు కీలక నిర్ణయాలకు కారణం అవుతున్నాయి.

## జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాపై పిటిషన్లు..
# కేంద్రానికి 'సుప్రీం' కీలక ఆదేశాలు..!

మొదటి పేజి తరువాయి



సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషన్లను విచారించింది. విద్యావేత్త జహూర్ అహ్మద్ భట్, సామాజిక కార్యకర్త అహ్మద్ మాలిక్‌తో పాటు పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. 2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు త్వరగా రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని పిటిషనర్లు కోరారు. ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2024 సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, త్వరలో రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని పునరుద్ధరించాలని ఆ సమయంలో సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. జమ్మూ కశ్మీర్‌కు ముందస్తు రాష్ట్ర హెూదా రాజ్యాంగపరమైన అవసరమని ఇర్ఫాన్ హాఫీజ్ పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హెూదా పిటిషన్‌లో వాది అయిన ఇర్ఫాన్ హాఫీజ్ లోన్.. సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గతంలో 2024 సెప్టెంబర్ నాటికి జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించాలని, త్వరలోనే రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని ఆదేశించిందని తెలిపారు. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్ర హెూదాను నిర్దిష్ట కాలపరిమితితో పునరుద్ధరించాలని కోర్టుకు ఒక ప్రతిపాదనను సమర్పించారు. జమ్మూ కశ్మీర్ మంత్రివర్గం ఆమోదించిన ఈ ప్రతిపాదన కాపీని కోర్టుకు సమర్పించామని ఆయన తెలిపారు. కేంద్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ.. ఈ అంశంపై జమ్మూ కశ్మీర్ పరిపాలనతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని, ఇందులో అనేక సున్నితమైన అంశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా కేంద్రపాలిత ప్రాంతాన్ని ప్రతికూల కోణంలో చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.

## వయనాడ్ బాధితుల కోసం నిధులు విడుదల చేయాలి

మొదటి పేజి తరువాయి



శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి మరియు సామాజిక సంక్షేమ ఆకాంక్షల సాకారం కోసం కేంద్రం జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీని కోరినట్లు తెలిపారు. కేంద్రంలోని పాలక ప్రభుత్వం, కేరళ మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కన పెట్టేందుకు యత్నించామని అన్నారు. ఈ ప్రయత్నాన్ని సానుకూల, ఆరోగ్యకరమైన, ఆశాజనకమైన మరియు నిశ్చయాత్మక చర్యగా అభివర్ణించారు. జాతీయ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నిరంతరం నిర్మాణాత్మక ప్రమేయం కలిగి ఉంటాయని అన్నారు. ఎత్తుపల్లాలు ఉండవచ్చని కానీ ఇరు ప్రభుత్వాల మధ్య సంబంధాలు బహిరంగంగా మరియు బలంగా ఉంటాయని అన్నారు. ఒకపార్టీని మరో పార్టీ దూరంగా ఉంచే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. కేరళ ప్రభుత్వం కేంద్రంతో తమ అవసరాలను వెల్లడిస్తూనే ఉంటుందని, రాష్ట్రం ఎప్పుడూ ఆశను కోల్పోదని అన్నారు. వయనాడ్ విపత్తు బాధితుల పునరావాసం కోసం ఒకేసారి మొత్తంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ నుండి రూ.2,221.03 కోట్లు కేటాయించాలన్న కేరళ డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. గ్రాంట్‌ను తిరిగి చెల్లించదగిన రుణంగా కాకుండా ఒకేసారి అందించే సాయంగా పరిగణించాలని మోడీని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర రుణపరిమితిని తగ్గించాలనే కేంద్రం నిర్ణయం మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధుల సమీకరణ అవకాశాన్ని గణనీయంగా తగ్గించిందని అన్నారు. కేరళ రుణ పరిమితిని రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో 0.5శాతంగా నిర్ణయించాలని మోడీని కోరినట్లు తెలిపారు. కోజికోడ్‌లోని కినలూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలనే కేరళ డిమాండ్‌ను పినరయివిజయన్ పునరుద్ఘాటించారు.

## త్వరలో దేశవ్యాప్తంగా 'సర్'..
# త్వరలో ఏ రాష్ట్రాల్లో జరుగుతుందంటే..?

మొదటి పేజి తరువాయి




స్థానిక ఎన్నికలు, ఎన్నికలు జరుగనున్న, జరుగుతున్న రాష్ట్రాల్లో స్పెషల్ డ్రైవ్ ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికలతో బిజీగా ఉందని.. దాంతో సర్‌పై దృష్టి పెట్టలేమని ఈసీ చెబుతున్నది. వచ్చే ఏడాది అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఐదు రాష్ట్రాలతో పాటు తొలి దశలో పలు రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభించే ఛాన్స్ ఉంది. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గత సోమవారం తెలిపారు. ఈ నెల ప్రారంభంలో జరిగిన ఒక సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు రాబోయే నుంచి 15 రోజుల్లో సర్ ప్రక్రియను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రక్రియ పూర్తయ్యాక రాష్ట్రాల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ప్రధాన ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో 2008 నుంచి ఓటర్ల జాబితాలున్నాయి. ఆ సమయంలోనే దేశ రాజధానిలో చివరిసారిగా సమగ్ర సవరణ జరిగింది. ఉత్తరాఖండ్‌లో చివరి సర్ 2006లో నిర్వహించగా.. ఆ సంవత్సరం ఓటర్ల జాబితా ఇప్పుడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. చాలా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల చివరి సర్ ప్రక్రియ 2002 నుంచి 2004 మధ్య జరిగింది. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది.

## బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన
# ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన బంజారాహిల్స్‌లో భారీ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. సుమారు రూ.750 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పత్రాలతో స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో సర్వే నంబర్ 403లో ఐదెకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 1.20 ఎకరాల స్థలాన్ని జలమండలికి వాటర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం గతంలో కేటాయించింది. అయితే, పార్థసారథి అనే వ్యక్తి ఈ మొత్తం ఐదెకరాల భూమి తనదేనంటూ అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ పత్రాలతో కోర్టును ఆశ్రయించాడు. వాస్తవానికి ఈ భూమి సర్వే నంబర్ 403 కాగా, అతను 403/52 అనే నకిలీ సర్వే నంబర్‌ను సృష్టించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. కోర్టులో కేసు విచారణలో ఉండగానే, పార్థసారథి ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, బౌన్సర్లు, వేటకుక్కలను కాపలాగా ఉంచాడు. లోపల తాత్కాలిక షెడ్లు నిర్మించి, భూమిని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. వాటర్ రిజర్వాయర్ నిర్మాణానికి వెళ్లిన జలమండలి సిబ్బందిని అడ్డుకోవడంతో పాటు, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. హైడ్రా సిబ్బంది ప్రత్యేక యంత్రాలతో కబ్జాదారు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్, షెడ్లను పూర్తిగా కూల్చివేశారు. అనంతరం 5 ఎకరాల భూమి చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. భూకబ్జాకు పాల్పడిన పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్‌దే ప్రధాన పాత్ర

మొదటి పేజి తరువాయి

"నారెడ్కో తెలంగాణ 15వ ప్రాపర్టీ షో"ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. దేశంలోనే వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పురోగమక విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు హైదరాబాద్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాయని తెలిపారు. ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల విస్తరణకు రియల్ ఎస్టేట్ కీలక మౌలిక సదుపాయాలను అందిస్తోందని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇటీవల ఎకరం స్థలం రూ.177 కోట్లకు అమ్ముడు పోవడమే అందుకు నిదర్శనమని చెప్పారు. పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు లభించడం పెట్టుబడిదారులు, రియల్టర్ల విశ్వాసాన్ని మరింత పెంచిందని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్, పర్యాటక రంగాలు పరస్పరం మద్దతుగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, నారెడ్కో ప్రెసిడెంట్ విజయ్ సాయి మేక, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, కిరణ్, నారెడ్కో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ రెడ్డి, ఎం. వెంకయ్య చౌదరి, పి.రవిరెడ్డి, స్వామీనాథన్, కాళీప్రసాద్, వెంకటేష్, హరిబాబు, దశరథ్ రెడ్డి, కిరణ్ ఇతర బిల్డర్లు, ప్రమోటర్లు తదితరులు పాల్గొన్నారు.

## డెయిరీ ఫార్మ్‌లో 'అలియా భట్'..
# ఆశ్చర్యపోయిన ప్రియాంక గాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఓ డెయిరీ ఫార్మ్‌ను సందర్శించారు. అయితే, ఈ పర్యటనలో బాలీవుడ్ నటి పేరున్న ఓ ఆవు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ ఫార్మ్‌లో 'అలియా భట్' అని పిలుస్తున్న ఆవును చూసి ప్రియాంక ఎంతో ఆసక్తి కనబరిచారు. వివరాల్లోకి వెళితే... వయనాడ్‌లోని తిరువంబడి పరిధిలో ఉన్న కోడెన్‌చెరి డెయిరీ ఫార్మ్‌ను ప్రియాంక గాంధీ ఈ వారం ప్రారంభంలో సందర్శించారు. స్థానిక పాల సహకార సంఘం డైరెక్టర్ షీబా ఫ్రాన్సిస్ నడుపుతున్న ఈ ఫార్మ్‌లో ఆవుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. వాటిలో 'అలియా భట్' అనే పేరు ఆమెను బాగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆవులకు మేత తినిపిస్తూ, ఫార్మ్‌లో దాదాపు గంటసేపు గడిపారు. అక్కడే నెల రోజుల వయసున్న ఓ దూడకు 'మరియా' అని నామకరణం కూడా చేశారు. ప్రియాంక గాంధీ తమ ఫార్మ్‌కు రావడం కలలో కూడా ఊహించలేదని, ఆమె రాకతో తమకు ఎంతో ఆనందం కలిగిందని ఫార్మ్ నిర్వాహకురాలు షీబా ఫ్రాన్సిస్ తెలిపారు. "ఆమె ఫార్మ్‌లోని ప్రతి విషయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆవుల పేర్లు అడిగారు, ముఖ్యంగా అలియా భట్ పేరు ఆమెకు బాగా నచ్చింది. మేం కూడా ఆమె సూచించినట్లే ఓ దూడకు మరియా అని పేరు పెట్టాం" అని వివరించారు. ఈ ఫార్మ్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలలో ఎన్నో అవార్డులు అందుకుందని, అందుకే పాడి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రియాంక ఇక్కడికి వచ్చారని కోడెన్‌చెరి కో-ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ జినూ థామస్ అన్నారు. పర్యటనలో భాగంగా ప్రియాంక స్థానిక రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పాడి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, ఖర్చులకు, ఆదాయానికి పొంతన లేకపోవడంతో చాలామంది ఈ రంగాన్ని వదిలేస్తున్నారని జినూ థామస్ ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల మందుల ధరలు పెరగడం, సరైన బీమా సౌకర్యం లేకపోవడం, నాణ్యమైన దాణా కొరత, వన్యమృగాల దాడులు వంటి సమస్యలను రైతులు ప్రియాంక దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యలను సంబంధిత మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..
# తెలంగాణకు మళ్లీ భారీ వర్ష సూచన

హైదరాబాద్: తెలంగాణలో వర్షాలు ఇప్పట్లో తగ్గుముఖం పట్టేలా లేవు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారనుండటంతో వచ్చే వారం రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ఒక ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీనికి తోడు బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం మరింత బలపడి ఈ నెల 11 నాటికి అల్పపీడనంగా మారే సూచనలున్నాయని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో వచ్చేవారం కుండపోత వర్షాలు తప్పవని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాబోయే మూడు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేసింది. అలాగే శని, ఆదివారాల్లో భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో 9.15 సెం.మీ. వర్షం కురవగా, మల్కలపల్లిలో 7.55 సెం.మీ., నల్లగొండ జిల్లా తిప్పర్తిలో 6.78 సెం.మీ. వర్షపాతం రికార్డయినట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలం ఆరంభంలో వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు కురిశాయని, ఆ ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తన ప్రకటనలో పేర్కొంది.

## ఆర్ఎస్ఎస్-బిజెపిలవి
# ఫ్యూడల్ మనస్తత్వాలు : ఖర్గే

మొదటి పేజి తరువాయి

సిజెఐపై చెప్పును విసరబోయిన ఘటన కానీ, రారుబరేలీలో దొంగ అనుకుని దళిత వ్యక్తిని కొట్టి చంపిన ఘటన కానీ, తాజాగా దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ ఆత్మహత్య కానీ పరిశీలిస్తే ఆర్ఎస్ఎస్ బిజెపిల ప్రమాదకరమైన ఫ్యూడల్ మనస్తత్వాన్ని తెలియజేస్తున్నాయి అని శుక్రవారం ఎక్స్ పోస్టులో ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా, నరేంద్ర మోడీ పాలనలో 2013 నుంచి 2023 వరకు ఆదివాసీలు, దళితులపై నేరాల శాతం పెరిగింది. దళితులపై 46 శాతం, ఆదివాసీలపై 91 శాతం నేరాలు పెరిగినట్లు ఎన్‌సిఆర్‌బి (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) నివేదిక తెలియజేసింది అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాజాగా కులవివక్ష వల్ల ఐపిఎస్ అధికారి, వేధింపులతో రారుబరేలీలో హరిఓం వాల్మీకి, సిజెఐపై చెప్పుతో చేయబోయిన దాడి, గురువారం బిజెపి అధికారంలో ఉన్న రాజస్థాన్ సవాయి మాధోపూర్ జిల్లాలో వృద్ధ దళిత మహిళ కమలాదేవి రారుగర్ తన కాళ్లకు ఉన్న వెండి చీలమండల్ని తీసుకోవడానికి ఆమెను దారుణంగా కొట్టినది గానీ ఇటీవల జరిగిన ఈ వరుస సంఘటనలన్నీ పరిశీలిస్తే కేవలం వేర్వేరు సంఘటనలు కాదు.. అవి ఆర్ఎస్ఎస్- బిజెపి ఫ్యూడల్ మనస్తత్వం యొక్క ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయి. ఈ సంఘటనలు భారత రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం అనే ప్రాథమిక సూత్రాలపై దాడిని ప్రతిబింబిస్తాయి. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలు, అణగారిన వర్గాలను బెదిరించడం, అణచివేయడం వంటి రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. రాజ్యాంగం ద్వారానే భారతదేశం పరిపాలించబడుతుంది. తీవ్రవాద భావాజాలం యొక్క ఆదేశాల ద్వారా కాదు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఆర్ఎస్ఎస్ బిజెపిల భావజాలంతో దాడులకు గురవుతున్నారు. వారెంతో నలిగిపోతున్నారు. మీరు (బిజెపి నేతలు) మీ సొంత కళ్లజోడు పెట్టుకుని.. అసలు సమస్యల్ని చూడలేకపోతున్నారు అని ఖర్గే ఎక్స్ పోస్టులో ఆర్ఎస్ఎస్ బిజెపిలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## తెలంగాణలో డీజీపీ ఎదుట
# లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

హైదరాబాద్: తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డీజీపీ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హెూదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు డీజీపీ చెప్పారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని డీజీపీ వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హెూదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది...
# పాత విధానంలోనే కొనసాగించాలి: షర్మిల

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు. దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు. ఇంతకాలం విజయవంతంగా నడుస్తున్న ట్రస్ట్ విధానాన్ని పక్కనపెట్టి, ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ బీమాకు అనుసంధానించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కోరారు. ఆసుపత్రులకు ఉన్న రూ.2700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## విశాఖ ఇక మినీ ముంబై...
# ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

అమరావతి నిర్మాణ పనులకు వేగం

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ (%జ=ణూ%) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ
# అభ్యర్థిని ఎంపిక చేసిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి



నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ లో ఉన్న మైనార్టీల ఓట్లన్నీ పడటంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఓట్లు పడతాయి. కమ్మ సామాజికవర్గం రేవంత్ రెడ్డిని బాగా ఇష్టపడుతుంది. ఎందుకంటే చంద్రబాబుకు నమ్మకమైన శిష్యుడు కావడంవల్ల. దీంతో ఆ వర్గానికి చెందిన ఓట్లు కూడా పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సామాజికవర్గం మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదు. బీఆర్ఎస్ వైపే వివిధ కారణాలవల్ల మొగ్గుచూపారు. కానీ ఇప్పుడు కేంద్రంలో బీజేపీ, ఏపీలో టీడీపీ అధికారంలో ఉండటంతో కమ్మ సామాజికవర్గం ఓట్లు కాంగ్రెస్ కు పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో నవీన్ గెలుపు ఖాయమనే ధీమాలో కాంగ్రెస్ శ్రేణులున్నాయి. చివరకు ఎవరు విజయం సాధిస్తారనేది వచ్చే నెలలో తేలిపోనుంది. అప్పటివరకు వేచిచూద్దాం!. జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఉపఎన్నిక ఖరారు అయినప్పుడే రేవంత్ రెడ్డి క్యాంపు నుంచి నవీన్ యాదవ్ కు సంకేతాలు వెళ్లాయి. నియోజకవర్గంలో పని చేసుకోవాలని సూచించారు. అయితే పోటీకి చాలా మంది ప్రయత్నించారు. అందర్నీ రేవంత్ రెడ్డి ప్రణాళికాబద్ధంగా పక్కకు తప్పించారు. నవీన్ యాదవ్ కు టిక్కెట్ ఖరారు చేయించారు. ప్రకటనకు ముందు ఓటర్ కార్డుల పంపిణీ వివాదంలో కేసు నమోదు కావడం.. ఓటు చోరీపై రాహుల్ ప్రచారం చేస్తున్న కారణంగా ఆలోచిస్తారేమో అనుకున్నారు. కానీ కాంగ్రెస్ రిస్క్ తీసుకోలేదు. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వానికి ప్రధానంగా మజ్లిస్ నుంచి మద్దతు లభించింది. గతంలో మజ్లిస్ నాయకుడే నవీన్ యాదవ్. ఆయన కుటుంబానికి వ్యక్తిగత బలం ఉంది. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి బలమైన పోటీ ఇవ్వగలరు. అటు మజ్లిస్ మద్దతు.. ఇటు సొంత బలం కూడా ఉండటంతో ఆయనకు టిక్కెట్ ఖరారు చేయడంలో కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి వేరే ఆలోచనలు చేయలేదు. జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం..డిపాజిట్ తెచ్చుకోవడానికి సరిపోతుంది. గెలవడానికి సరిపోదు. అన్ని సమీకరణాలు కలిసి వస్తేనే గెలుపు. ఆ సమీకరణాలన్నీ నవీన్ యాదవ్ తో కలసి వస్తాయి. చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబం ఒకప్పుడు రౌడియిజం చేసేదని అందరికీ తెలుసు.కానీ తర్వాత రాను రాను రౌడీయిజానికి చెక్ పడింది. ఆ కుటుంబంపై ఇమేజ్ అలాగే ఉంది. అందుకే ఇతర పార్టీలు వారిని పార్టీల్లో చేర్చుకునే ప్రయత్నం చేయలేదు. కానీ మజ్లిస్ ఎప్పుడూ అలా అనుకోలేదు. చాన్స్ ఉన్నప్పుడు టిక్కెట్ ఇచ్చింది. లోపాయికారీ ఒప్పందాల్లో పోటీ చేయనప్పుడు అవకాశం ఇవ్వలేదు. వారిపై ఒవైసీకి సాఫ్ట్ కార్నర్ ఉంది. అందుకే నవీన్ కు టిక్కెట్ ఇస్తే పోటీ చేయబోమని పరోక్షంగా మద్దతు ఇస్తామని సంకేతాలు ఇచ్చారు. జూబ్లిహిల్స్ లో 90వేలకుపైగాఉన్న మైనార్టీలకు ఓట్లు విజేతను నిర్ణయిస్తాయి. ఆ వర్గాల్లో నవీన్ యాదవ్ కుటుంబానికి పట్టు ఉంది. మజ్లిస్ మద్దతు ఇస్తే వారు వేరే పార్టీకి ఓటు వేసే అవకాశం ఉండదు. అందుకే నవీన్ యాదవ్ అభ్యర్థి అయితే కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ముందు నుంచీ ఓ ప్రచారం ఉంది. అందుకే అభ్యర్థిత్వం కలసి వచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ మరింత కష్టపడాల్సిందే

# వైసీపీలోకి కీలక నేత రీ ఎంట్రీ - మారుతున్న లెక్కలు..!?

మొదటి పేజి తరువాయి

క్షేత్ర స్థాయిలో మారుతున్న పరిస్థితులు కీలక నిర్ణయాలకు కారణం అవుతున్నాయి. 2024 ఎన్నికల వేళ వైసీపీని వీడిన నేతల్లో కొందరు ఇప్పుడు తిరిగి రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దం అవుతున్నారు. అందులో భాగంగా ఒక కీలక నేత తో ఇప్పటికే చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఆయన తిరిగి పార్టీలోకి వస్తారనే చర్చ జరుగుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు పూర్తయింది. వైసీపీ లక్ష్యంగా కూటమి పార్టీలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. జగన్ పర్యటనలతో వైసీపీలో తిరిగి జోష్ కనిపిస్తోంది. పార్టీ వీడిన నేతలు కొందరు తిరిగి టచ్ లోకి వచ్చారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి క్రిష్ణ మోహన్ ఉన్నారు. ఆయన బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు. ఆయన కాంగ్రెస్ టీడీపీ నుంచి 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు వైసీపీ అధికారంలోకి వచ్చింది కానీ ఆయన ఓటమి పాలు అయ్యారు. పోనీ సర్దుకుందామని అనుకుంటే తన రాజకీయ ప్రత్యర్ధి కరణం బలరామకృష్ణమూర్తి వైసీపీలో చేరడం అది కూడా తనను ఓడించిన వారు తన పార్టీలోకి రావడం, తన సొంత సీటు ఆయనకు ఇచ్చి తనను వేరే చోటకు వైసీపీ అధినాయకత్వం వెళ్ళమనడంతో అలిగిన క్రిష్ణ మోహన్ 2024 ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఆమంచి ఆ పార్టీ తరఫున డిపాజిట్ తెచ్చుకున్న ఏకైక లీడర్ గా నిలిచారు. అయితే ఇపుడు ఆయన మీద వైసీపీ చూపు పడింది అని అంటున్నారు. ఆయనను తెచ్చి పార్టీలో గట్టి నేతగా నిలబెడితే ప్రకాశం జిల్లాలో వైసీపీకి కొత్త వెలుగులు వస్తాయని ఆ పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారు. తాజాగా వైసీపీ ఒంగోలులో రీజనల్ పార్టీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం పైన చర్చ జరిగింది. జిల్లాలో వైసీపీకి కీలకంగా వ్యవహరించిన బాలినేని జనసేనలోకి వెళ్లారు. ఇక.. ఆమంచి కాంగ్రెస్ నుంచి బయటకు రావాలని భావిస్తున్న వేళ.. ఆయనతో వైసీపీ నేతలు టచ్



లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆమంచి జనసేన లేదా వైసీపీలోకి తిరిగి వస్తారని ప్రచారం సాగుతోంది. జనసేన కూటమిలో ఉండటం.. మూడు పార్టీలకు చీరాల లో నేతలు ఉండటంతో... వైసీపీలోకి రావటం ద్వారా వచ్చే ఎన్నికల కోసం ముందస్తుగానే లైన్ క్లియర్ చేసుకోవచ్చనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఆమంచి నియోజకవర్గం చీరాల టీడీపీకి సిట్టింగ్ స్థానం కావటంతో వచ్చే ఎన్నికల్లో పొత్తు కొనసాగినా జనసేనకు ఇచ్చే అవకాశం ఉండదని భావిస్తున్నారు. అయితే, చీరాల - అద్దంకి విషయంలో జగన్ ఫైనల్ నిర్ణయం కీలకం కానుంది. జనసేనలోకి వెళ్లిన బాలినేనికి ఇప్పటి వరకు ఎలాంటి ప్రాధాన్యత లేని అంశం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఫలితంగా కూటమిలోకి వెళ్లటం కంటే వైసీపీ నుంచి సీటు పైన హామీ వస్తే ఆ పార్టీలోకి వెళ్లాలని మద్దతు దారులు సూచన చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు ఆమంచి తిరిగి వైసీపీలో చేరుతారనే చర్చ వేళ.. తుది నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## సత్తుపల్లి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో. ఓట్‌చోరి. సంతకం ప్రచారం కార్యక్రమం ప్రారంభించిన. రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి. అక్టోబర్ 10.: సత్తుపల్లి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో. ఓట్‌చోరి. సంతకం ప్రచారం కార్యక్రమం ప్రారంభించిన. రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్. మా ఓట్లు దొంగతనాన్ని ఆపండి అంటూ. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారత ఎన్నికల కమిషన్ కు వినతి పత్రాలు కార్యక్రమం చేపట్టి మొదటి వినతి పత్రాలు కార్యక్రమం చేపట్టి మొదటి వినతి పత్రంపై సంతకం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్. భారతదేశ పౌరులమైన ఓటరు జాబితా తారుమారు మరియు హక్కును రద్దు చేయాలి అని డిమాండ్ చేసిన డాక్టర్ మట్టా దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో.ఓట్‌చోరి. సంతకాలు ప్రజల నుండి సేకరించి టిపిసిసి ద్వారా ఎన్నికల కమిషన్ కు అందించి మా పోరాటం సాగిస్తామని తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాది చెన్నారావు మాజీ కౌన్సిలర్ దూదుపాల రాంబాబు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు కమల్ పాషా హాయ్ శీను మానుకోట ప్రసాద్ పింగళి సామేలు మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కుమారి సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## నాయకుడా..? సేవకుడా..? పాతులవత్ రఘు నాయక్

### బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రఘునాయక్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం పరిధికి చెందిన ఏనుగు చెరువు తండా.. రఘు నాయక్ మాట్లాడుతూ.. పెద్దపల్లి నాగారం గ్రామం పెట్రోల్ బంక్ నుండి ఏనుగు చెరువు తండ వరకు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా చెట్లు రావడంతో.. సొంత డబ్బులతో.. ఏనుగు చెరువు తండా వెళ్లే దారి పూర్తిగా.. చెట్లను తీసివేయడం జరిగింది.. గత కొద్ది రోజులుగా.. మూలమలుపులు ఎక్కువగా ఉండడం వలన చీకటి అయిపోతే విద్యుత్ లైట్లు లేకపోవడంతో చెట్లు పూర్తిగా రోడ్డుకు అడ్డంగా ఉన్న కారణంగా.. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు చాలామంది ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న రఘునాయక్ వెంటనే స్పందించి..





సొంత డబ్బులతో.. మూలమలుపులలో చాలామంది చెట్లు పెద్ద ఎత్తున ఉన్న కారణంగా.. కింద పడే అవకాశం ఉంది అంటూ.. ఏనుగు చెరువు తండావాసులకు ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఈ యొక్క కార్యక్రమం చేపట్టానని తెలియజేశారు ఏనుగు చెరువు తండా ప్రజలు రఘు నాయక్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపులినాగారం వాసులతోపాటు ఏను చెరువు తండా వాసులు ఈ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

## వికాస్ కళాశాలలో జి ఎస్ టి ఆవశ్యకత పై వ్యాసరచన పోటీలు







విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట వికాస్ కళాశాలలో ఈ రోజు ఎంతో ప్రతిష్టాత్మకమైన అంశం జి ఎస్ టి గురించి విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసే దిశగా వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి కొండలరావు అధ్యక్షతన వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి పాల్గొనగా ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులను వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి కృష్ణమాచారి మరియు అధ్యాపక సిబ్బంది చేతులమీదుగా బహుమతులను అందించటం జరిగింది వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతిని డిగ్రీ తృతీయ సంవత్సరం బీసీఎ చదువుతున్న విద్యార్థి జి సాయి వెంకట కృష్ణ సాధించగా రెండవ బహుమతి మొదటి సంవత్సరం బియస్సి కంప్యూటర్ విద్యార్థి కైవసం చేసుకున్నారు,యాక్టివిటీస్ విభాగంలో ప్రధమ బహుమతి సాధించిన విద్యార్థిని (తృతీయ సంవత్సరం బీసీఎ)బి కోమలి గెలుపొందగా రెండవ బహుమతి తృతీయ సంవత్సర కంప్యూటర్ విద్యార్థిని పి శ్రీదేవి సాధిచారు వీరికి వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి కొండలరావు మరియు అధ్యాపక బృందం కలిసి బహుమతులను అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మరియు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కేఎల్ఆర్

### బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.

### రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి... గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా... పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టంను మించిన రేవంత్ అహంకారం

- రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లతో ఆట
- హైకోర్టు స్టే ప్రభుత్వం వైఫల్యానికి చిహ్నం
- బీసీల హక్కులు తాకట్టు
- జిల్లా మంత్రులు కమిషనర్ కోసమే పని చేస్తున్నారు
- రెండేళ్లు దాటిన జిల్లాలో కనిపించిన ప్రగతి
- కేంద్ర ప్రభుత్వం నిధులను మావి అని చెప్పుకోవడం శోచనీయం
- మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు విధించిన స్టే రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో కాంగ్రెస్ పాలనకు నల్లపేజీగా నిలిచిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "రాజకీయ లాభం కోసం చట్టాన్ని తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం ఇప్పుడు న్యాయస్థానం చేతిలో చెంపదెబ్బ తిన్నది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ వర్గాల మద్దతు సంపాదించాలనే ఉద్దేశంతో తొందరపాటుగా రిజర్వేషన్లను ప్రకటించిందని ఆయన అన్నారు. కానీ ఆ ప్రక్రియలో సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించిన 'ట్రిపుల్ టెస్ట్' ప్రమాణాలను విస్మరించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు. బీసీ వర్గాల సామాజిక, విద్యా స్థితిగతులపై స్వతంత్ర కమిషన్ నివేదిక లేకుండా, ప్రభుత్వ అంచనాల ఆధారంగా శాతం నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన తెలిపారు. "ఈ ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేకపోవడం కాదు, కావాలనే నిర్లక్ష్యం చేయడం. చట్టం కంటే రాజకీయ లాభం ముఖ్యం అన్న ధోరణి తెలంగాణ పాలనలో స్థిరపడింది" అని ఆయన విసురుగా అన్నారు. హైకోర్టు స్టే వెనుక ఉన్న అసలు కారణం రేవంత్ ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగమేనని కోటేశ్వరరావు అన్నారు. "న్యాయ సలహాలను పట్టించుకోకుండా, అధికారుల సూచనలను పక్కన పెట్టి, కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లోనై తీసుకున్న నిర్ణయాలు ఈ అవమానకర పరిస్థితికి దారి తీశాయి. ప్రజాస్వామ్యంలో చట్టం కంటే పెద్దది ఏదీ లేదు. కానీ రేవంత్ ప్రభుత్వం చట్టాన్ని కాళ్ల కింద వేసి పరిపాలన చేస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలలో పరిపాలన స్తంభించిందని, ప్రజలకు అవసరమైన సేవలు అందడం కష్టమైందని ఆయన వివరించారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడే హక్కు న్యాయవ్యవస్థదే. అందుకే హైకోర్టు ప్రజల తరపున మాట్లాడింది. ఇది కేవలం రిజర్వేషన్లపై తీర్పు కాదు %-% ఇది రేవంత్ ప్రభుత్వ అహంకారంపై తీర్పు" అని కోటేశ్వరరావు పేర్కొన్నారు. బీసీ వర్గాల అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోందని, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్‌పై విరక్తి వ్యాపిస్తున్నదని ఆయన అన్నారు. "బీసీలు అడుగుతున్నారు %-% మాకు న్యాయం ఎక్కడ? రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిన ఈ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయింది" అని ఆయన హెచ్చరించారు. బీసీ సమాజాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇక రాజకీయంగా తట్టుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాజకీయ లాభం కోసం చట్టాన్ని ఉల్లంఘించే ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయపరమైన పునాదులు లేకుండా నిర్ణయాలు తీసుకుంది. రాజ్యాంగం చెప్పిన సూత్రాలను విస్మరించింది. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు" అన్నారు. "హైకోర్టు తీర్పు కేవలం ఒక కేసు కాదు, ఇది ఒక బోధ. చట్టం పైనే రాజకీయం ఉండాలి. చట్టాన్ని లెక్కచేయని నాయకత్వం ప్రజల విశ్వాసం కోల్పోతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధానమైన సమస్యలు అలాగే అయిపోయాయని విమర్శించారు. ముగ్గురు మంత్రులు కూడా కేవలం కమిషన్ కోసం ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి పనిలో కూడా కమిషనర్ తీసుకోకుండా మంత్రులు పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా కూడా కనిపించట్లేదని అన్నారు. అంతే కాకుండా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సైతం మేమే



తీసుకువచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నాను. పామాయిల్ సాగు విషయంలో కంపెనీ యజమానులు నకిలీ మొక్కలు పంపిణీ చేసి రైతులను నష్టపరిచినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నకిలీ మొక్కల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు మొక్కలను కూడా మరల ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపించకపోతే జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన ఎదుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ డాక్టర్ నెల్లూరు బెనర్జీ, బోయినపల్లి సురేష్, రుద్ర గాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా నేడు 15 ఏళ్ళ మైలురాయిని చేరుకున్న చంద్రబాబు నాయుడు

### సీఎం చంద్రబాబు కు అభినందనలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ - కొవ్వాసు



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): 1995 సెప్టెంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు రెండు పర్యాయాలుగా 8 సంవత్సరాలు 255 రోజులు సీఎంగా పనిచేసారు. ఈ సందర్భంగా ఎపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ మూడోసారి 2014లో నవ్యాంధ్ర సీఎంగా 1816 రోజులు, తిరిగి ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా గత 485 రోజులుగా పనిచేస్తున్నారని మొత్తం మీద సీఎంగా నేటితో సరిగ్గా 15 ఏళ్ళ మైలురాయిని దాటుతున్నారని, ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు. నిత్య కృషీవలుడు, అలుపెరగని పోరాటయోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి, సంపద సృష్టికర్త, తెలుగుప్రజల నమ్మకం, జనం మెచ్చిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

## అక్టోబర్ 15 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 15 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి ఇంగ్లీష్, నేలకొండపల్లి బాయ్స్ నందు జనరల్ జెఎల్ మ్యాథ్స్, స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు మ్యాథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ పోస్ట్ లు, వైరా గర్ల్స్ నందు పిజిటి ఇంగ్లీష్, ఖమ్మం గర్ల్స్ నందు ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉందని అన్నారు. జె.ఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం మార్కులతో పాటు బీ.ఇడీలో 50 శాతం మార్కులు, టి.జి.టి. పోస్టులకు సంబంధిత సబ్జెక్టు గ్రాడ్యుయేషన్, బీ.ఇడి లో 50 శాతం మార్కులతో టెట్ తప్పనిసరి అని, బోధన అనుభవం 3 సంవత్సరాలు ఉండాలని, అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు. అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు, ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 15 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని, షాట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు తరలించే నాటికి పునరావాసం పరిహారం ఇవ్వాలి...

### సిపిఎం పార్టీ... కూనవరం..





కూనవరం : అక్టోబర్ 10: (నేటి శుభోదయం): మండలంలోని కూనవరం పంచాయతీ పరిధి18 సంవత్సరంలో నిండిన యువతీ యువకులకు పోలవరం పునరావాసం పరిహారం ఇవ్వాలని ఇట్టి సమస్యపై నేటికీ 300 పైచేలుకు యువతీ యువకులు ఎదురుచూస్తున్నారని పోలవరం కట్ ఆఫ్ డేట్ 20 22 10 వ నెల కారణంగా అనర్హులుగా నిర్ధారించబడి యువకులు యువతులు మానసిక శోభ అనుభవిస్తున్నారని ఈ ప్రాంతంలో కనీసం నివాసం కూడా లేని అనర్హులకు



తారండార్ ప్యాకేజీ లో పేర్లు ఉండటం ఇతర రాష్ట్రాల వారి పేరు సైతం పోలవరం ప్యాకేజీ లో పేర్లు రావడం తాత తండ్రుల కాలంగా ఇదే ప్రాంతంలో నివాసం ఉండి ఇక్కడే పుట్టి చదివిన వారి పట్ల ప్రభుత్వాలు తీవ్ర వివక్ష చూపడం తగదని 2013 చట్ట అనుగుణంగా తరలించే నాటికి యువత యువకులకు పునరావాసం పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం ఏలుతున్న పెద్దలు వారి పిల్లలకు అన్ని విధాలైన సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంలో పోలవరం పేరుతో సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసిత యువత





యువకులకు తీవ్ర అన్యాయం చేయడం దారుణమని ఈరోజు స్థానిక సచివాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎల్టిసి. వీఆర్వో వారికి దరఖాస్తు ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కూనవరం పట్టణ సిపిఎం కార్యదర్శి కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ పునరావాసం పరిహారం కల్పించే వరకు పోరాటానిక్ కొనసాగిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తలగానే నాగరాజు గడ్డిపాటి షణ్ముఖరావు జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మండల కార్యదర్శి బాబు బొర్రయ్య తాళ్లూరు శ్రీనివాసరావు నోముల సత్యనారాయణ బత్తుల ఉదయ్. సతీష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## విద్యుత్ చార్జీల భారం మా పంచాయితీల మోపొద్దు అని కూనవరం ఎంపిడిఓ నీ కలిసిన కూనవరం మండల ప్రజా ప్రతినిధులు



కూనవరం: అక్టోబర్ 10: ( నేటి శుభోదయం ): రాష్ట్రం లోని ప్రతి పంచాయతీ కి విద్యుత్ ఛార్జీల భారం మోపిన ప్రభుత్వం. కూనవరం మండలం లోని అన్ని పంచాయతీలకి కూడా విద్యుత్ చార్జీల భారం ఉన్న పరిస్థితి ఉంది. ఈ విషయం పై కూనవరం మండల సర్పంచ్ లు శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆంజనేయులు కలిసి విద్యుత్ సమస్యలపై వింత పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. వారు మాట్లాడుతూ పంచాయతీ ల లోని ఆర్థిక సంక్షోభం పై వివరణ ఇస్తూ నిధుల కొరత వలన పంచాయతీలు అభివృద్ధి ఆమడ దూరం లో ఉన్నాయి నిధుల సమస్య ల వలన త్రాగునీళ్ల సమస్య, వీధి దీపాల సమస్య, రోడ్ల సమస్యలు ఇలా ఏ పని కూడా పూర్తి చెయ్యలేని పరిస్థితి లో ఉన్నాం అలాంటిది ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు అంటూ కొన్ని లక్షల రూపాయలు మా పంచాయితీల మీద భారం మోపడం సరికాదు అని అన్నారు. మేము ప్రజా ప్రతినిధులు గా ఎన్నికైనప్పటి నుండి అర కొర నిధులతో మా పంచాయతీలలోనీ గ్రామాలను అభివృద్ధి వైపు నడప లేకపోతున్నాం అలాంటిది విద్యుత్ ఛార్జీలు కట్టమంటూ మా పై భారం మోపడం సరికాదు అని అన్నారు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కూడా పంచాయతీ లకు సరైన నిధులు కేటాయించకుండా అరకొర నిధులు పంచాయతీ విడుదల చేసి చేసినట్టుగానే ప్రతి సంవత్సరం విద్యుత్ ఛార్జీలు అంటూ మా పంచాయితీల నుండి నిధులు తిరిగి తీసుకొంటూ పంచాయతీ ల అభివృద్ధికి ప్రభుత్వాలుగండి కొడుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో లో పెద్దర్కూరు సర్పంచ్ మడకం నాగమణి, రేగులపాడు సర్పంచ్ బొగ్గా రామారావు, కూటూరు సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, చిన్నార్కూర్ సర్పంచ్ సున్నం అభిరామ్ పాల్గొన్నారు...

## జీఎస్టీ సంస్కరణల అమలుకు సహకరించండి

### కేంద్రీయ వస్తు సేవల పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాల సైదయ్య



కరీంనగర్, నేటి శుభోదయ ::: జీఎస్టీ సంస్కరణలు పేద మధ్యతరగతి ప్రజలకు ఒక వరం లాంటివని కేంద్రీయ వస్తు సేవల పన్నుల (సిజిఎస్ టి) శాఖ కరీంనగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కే.బాల సైదయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎల్ఐసి ఏజెంట్ల సంఘ భవనంలో వస్తు సేవల పన్ను అమలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు, ఆడిటర్లు, వాణిజ్య , వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఎస్టి సంస్కరణలు వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తాయని, రిటైల్ ధరలు తగ్గి వినియోగం బలపడుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వస్తు సేవల పన్నుల్లో గణనీయమైన సంస్కరణలు తీసుకువచ్చిన విషయాన్ని బాల సైదయ్య గుర్తు చేశారు. గతంలో ఐదు స్లాబులుగా ఉన్న వస్తు సేవల పన్నులు ప్రస్తుతం మూడు స్లాబులకు తగ్గిపోయాయని తెలిపారు. లగ్జరీ గూడ్స్ మినహా నిత్యవసరాలు అన్ని 0,5,18 శాతం స్లాబ్ లోకి వచ్చాయన్నారు. నిత్యవసరాలు, ఎలక్ట్రానిక్ గూడ్స్, సిమెంటు, వాహనాలు, ఆరోగ్యం, విద్య, చేతివృత్తుల ఉత్పత్తులపై పన్ను తగ్గడంతో నిత్యవసర వస్తువులు ప్రజలకు అందుబాటులోకి రావడానికి, ఆర్థిక వృద్ధికి



ఊతం ఇవ్వడానికి దోహదపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత వ్యాపార వాణిజ్య, సంఘాల ప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు. మార్పు చేసిన వస్తు సేవల పన్నుకు విరుద్ధంగా విక్రయాలు జరిగితే వినియోగదారులు సంబంధిత వివరాలను తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. అలాంటి సందర్భాలలో జీఎస్టీ అమలుకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సవరించిన జిఎస్టి విరుద్ధంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించే వ్యాపార వాణిజ్య సంస్థలకు సంబంధించిన వివరాలను తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కేంద్రీయ వస్తు సేవల పన్ను శాఖ పర్యవేక్షకులు పి ఎస్ ఎన్ బాబ్జి, ది శిరీష్ ,గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యవార్ కాన్సిరాం

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కన్వీనర్ వరుణ్ కుమార్**

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్**



చేవెళ్ల నేటి శుభోదయం ప్రతినిధి అక్టోబర్ 10 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాజకీయా అనే ప్రభాత ప్రభావితం చేసిన గొప్ప మేధావి మన్యవర్ కాన్షిరామని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కన్వీనర్ వరుణ్ కుమార్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడల వినయ్ కుమార్ అన్నారు హైదరాబాద్ నగరంలోని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యాలయంలో శుక్రవారం నాడు మన్యవర్ కాన్షీరామ్ 19 వ వర్ధనతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమలేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కన్వీనర్ కె.వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో సీట్లు మావే ఓట్లు ఓట్లు మావే సీట్లు మావే అని నినాదంతో బహుజనులను చైతన్యపరిచిన గొప్ప మేధావి మన్యవార్ కాన్సిరాం అని అన్నారు దేశ రాజకీయాలలో కొత్త వరవడిని నిర్మాణం చేసి రాజకీయాలలో మార్పులను తీసుకొచ్చిన మహానాయకుడు అని వక్తలు కొనియాడారు మాన్యువార్ కాన్షిరాం చేసిన పోరాటాల గురించి, ఉద్యమాన్ని జాతీయస్థాయిలో వ్యవస్థ నిర్మాణం చేసి ఈ దేశానికి కొత్త వారసత్వాన్ని అందించిన మహా నాయకుడికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా ఇవ్వాలి నివాళి అర్పించింది. ఈ కార్యక్రమంలో ఖైతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు తలారి సునీల్ కుమార్, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడపాలి

**రైతులు ఆకాంక్షలు నెరవేర్చాలి**

**టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ**



వైరా, నేటి శుభోదయ ::: వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ బోళ్ళ గంగారావు ను శుక్రవారం శాంతినగర్ లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ లో 20వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గంగారావును. అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి మాట్లాడుతూ వైరా వ్యవసాయ మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలని రైతుల ఆకాంక్షలను నెరవేరేలా మార్కెట్ యార్డ్ తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యులైన గంగారావుకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వరించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పదవి కేటాయించడంలో నాతోటి కార్యకర్తల కృషి పెద్దల దీవెనలు ఆశీస్సులు ఉన్నాయని నన్ను చైర్మన్ గా ఎంపిక చేసిన శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిత్రులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మీ అందరి ఆధర అభిమానాలతో ఈ పదవికి వన్నె తెస్తానని అందర్నీ కలుపుకుపోతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోతు బిక్యా,గడసందుల దర్గయ్య,దాసరి దానేలు,పందు, శేఖర్ రెడ్డి,పణితి శ్రీను,తేజవత్ నాగేశ్వరరావు, పాలేటి నరసింహారావు, పల్లపు కొండలు నగేష్,దురిసేట్టి నరసింహారావు గుగులోతు దుర్గ తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

# సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక సదస్సు

**అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ ఐ. ఎస్. సాయి అవినాష్.....**



నేరేడ్మెట్, అక్టోబర్ 10 :నేటి శుభోదయ: ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజలలో అవగాహన అత్యంత కీలకం అని నిపుణులు, నేరేడ్మెట్ ఎస్సై సాయి అవినాష్ సూచించారు. డిఫెన్స్ కాలనీలో ని నార్త్ పార్క్ లో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్, నేరేడ్మెట్ పోలీసులు కలిసి నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ. ఎస్. సాయి అవినాష్ మాట్లాడుతూ –"ఇప్పట్లో సైబర్ నేరస్తులు రకరకాల వలలు వేసి అమాయక ప్రజల కష్టార్జితాన్ని మోసం చేస్తున్నారు. ముఖ్యంగా లోన్ యాప్, డిజిటల్ అరెస్ట్, ఓఎల్ఎక్స్ మోసాలు, కరెంట్ బిల్ – వాటర్ బిల్ వసూలు పేరుతో మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఓటిపి – లింక్ స్కామ్‌లు, క్రెడిట్ కార్డ్ రెడీ ఆఫర్లు, కేవైసీ అప్డేట్ మోసాలు, న్యూడ్ వీడియోల ద్వారా బెదిరింపులు, కస్టమర్ కేర్ ఫ్రాడ్ వంటి మార్గాల్లో పౌరులను మోసం చేస్తున్నారు" అని వివరించారు. ప్రజలు ఇలాంటి వలల్లో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ పొరపాటున మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌కు కాల్ చేయడం గానీ, www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ, లేక సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించడం గానీ తప్పనిసరిగా చేయాలని సూచించారు. అలా చేస్తే పోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ పోలీసు సైబర్ క్రైమ్ నిపుణుడు హెడ్ కానిస్టేబుల్ కంటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మల్కాజిగిరిలో "తెలంగాణ బెల్లం చాయ్" దుకాణం ప్రారంభం

**యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, అక్టోబర్ 10 :నేటి శుభోదయ: మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలో "తెలంగాణ బెల్లం చాయ్" దుకాణం శుక్రవారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "నేటి యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా సృజనాత్మక మార్గాలను అన్వేషించడం అభినందనీయమైంది. ఇలాంటి సాహసాలు సమాజానికి, వ్యక్తిగత ఆర్థిక స్థితికి తోడ్పడతాయి. 'తెలంగాణ బెల్లం చాయ్' ఒక వినూత్న ఆలోచన. ఆరోగ్యానికి మంచిది, ప్రజలకు ఉపయోగకరం. ఈ దుకాణం ప్రారంభించిన అరుణ్‌కి అభినందనలు" అని పేర్కొన్నారు. దుకాణ నిర్వాహకుడు అరుణ్ మాట్లాడుతూ "తెలంగాణ సంప్రదాయ పానీయాన్ని ఆరోగ్యవంతమైన రూపంలో అందించడం మా ఉద్దేశ్యం. అలాగే యువతలో స్వయం ఉపాధి ధోరణి పెంపొందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, ఉపేందర్, అనిల్, నరేష్, జనార్ధన్, నవీన్, రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజలు, పలువురు కార్యకర్తలు, యువకులు, మరియు నిర్వాహకుడి కుటుంబ సభ్యులు హాజరై ప్రారంభోత్సవాన్ని హర్షించారు.




# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు**

**ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి**

**వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన ఖమ్మం జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ




పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వె నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుద్ధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ–హబ్ పని చేయాలని అన్నారు. పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ - హెల్మెట్ తప్పనిసరి




శామీర్ పేట ప్రెస్ క్లబ్‌లో పోలీసు అధికారులు సందేశం

శామీర్ పేట, అక్టోబర్ 10 :**(నేటి శుభోదయ):** "రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోతే తిరిగి రావు... ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ హెల్మెట్ మాత్రమే" అని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి ఆధ్వర్యంలో, దాతగా హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ సహకారంతో విలేకరులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

హెల్మెట్ ప్రాణరక్షకమే – సి ఐ గురువయ్య

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జినోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌ఓ గురువయ్య మాట్లాడుతూ–

"రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో 85 శాతం మంది హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే. చిన్న దూరం అయినా, పెద్ద దూరం అయినా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ ధరించి క్లిప్ కట్టకపోతే ఉపయోగం ఉండదు. సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపొద్దు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదం తప్పదు. సైబర్ నేరాలపై కూడా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. లోన్లు ఆన్లైన్‌లో తీసుకోవద్దు, అపరిచిత ఎ పి కె యాప్‌లు డౌన్‌లోడ్ చేయొద్దు" అని సూచించారు.



"తల ప్రధానం... హెల్మెట్ తప్పనిసరి" – ట్రాఫిక్ ఎస్ ఐ నవీన్ రెడ్డి

ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ రెడ్డి మాట్లాడుతూ%–

"రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నవారు ద్విచక్ర వాహనదారులే. మానవ శరీరంలో ఏ అవయవాన్నైనా మార్చవచ్చు కానీ తల మార్చే టెక్నాలజీ లేదు. తల లేకుంటే ప్రాణం ఉండదు. అందుకే హెల్మెట్ పెట్టుకోవడం తప్పనిసరి. మీకోసం మాత్రమే కాదు, మీ కుటుంబం కోసం కూడా ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనం నడపాలి" అని సూచించారు.

"యువతే ప్రమాదాలకు బలైపోతుంది" – డీఐ రాజు

శామీర్ పేట డీఐ రాజు మాట్లాడుతూ–

"2024లో దేశవ్యాప్తంగా జరిగిన 55,500 రోడ్డు ప్రమాదాల్లో సుమారు 1.80 లక్షల ద్విచక్ర వాహనదారులు గాయపడ్డారు. వీరిలో 30 వేల మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల మృతి చెందారు. ముఖ్యంగా 14 నుంచి 30 ఏళ్లలోపు యువతే ఎక్కువగా బలవుతోంది. స్కూల్ పరిసరాల్లోనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. విలేకరులు సమాజానికి మేలు చేయగలిగినవారు కాబట్టి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలి. సైబర్ నేరాలపై కూడా ప్రతిఒక్కరికి అవగాహన అవసరం" అని అన్నారు.

"అవసరమైతే సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం" –ఎస్ ఐ శశివర్ధన్ రెడ్డి

సబ్ ఇన్‌స్పెక్టర్ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ–

"హైవేల్లో 100 కి.మీ. వేగం పాటించే వారు గ్రామీణ చౌరస్తాల్లోనే ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నారు. పెద్దమ్మకాలనీ చౌరస్తాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతం కాబట్టి చాలా మంది హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు. ఎవరైనా సైబర్ క్రైమ్‌కు లేదా రోడ్డు ప్రమాదానికి గురైతే వెంటనే 1930, 1945 నెంబర్లకు డయల్ చేయాలి" అని సూచించారు.

విలేకరులకోసం ప్రత్యేక బీమా – ముజీబుద్దీన్

దాత ముజీబుద్దీన్ మాట్లాడుతూ–

"విలేకరులకు హెల్మెట్లు అందించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. సమాజ శ్రేయస్సు కోసం నా తరపున ఎలాంటి సహకారం కావాలన్నా చేస్తాను. విలేకరులకు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తాను. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటికే నివేదికలు పంపాము. రోడ్డు భద్రతపై అందరూ కృషి చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జినోమి వాలీ సి ఐ గురువయ్య, డీఐ రాజు, ఎస్. ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్. ఐ నవీన్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి, హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్, స్థానిక విలేకరులు కృష్ణ, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిచుకపై బ్రహ్మాస్త్రం!...

**డ్రైనేజీపై ఉందనే నెపంతో దుకాణం తొలగింపు!...**

**డ్రైనేజీపై దుకాణం తొలిగించినా మొత్తం కూల్చారని ఆవేదన**

**దళిత మహిళపై ఇంత కక్షసాధింపు తగునా?...**

**ఒక దళిత మహిళలకు ఇదేనా చేసే న్యాయం !....**

**బతుకు దేరువు కోల్పోవడంతో మీడియా ముందుకు!...**



వి.ఆర్.పురం,అక్టోబర్10(నేటి శుభోదయ ప్రతినిధి): పీచుకపై బ్రహ్మాస్త్రంఅంటే ఇదేనేమో! వరరామచంద్రాపురం మండలకేంద్రంలోమెయిన్‌రోడ్డులో ప్రజలకు,వాహనదారులకు, రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు రోడ్డు దగ్గరగా రావడంతో ప్రజలు వికలాంగులు వారి వారి వాహనంపై వెళ్లే సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరి బి.సి,కాలనీలో ఉన్నసమస్యలు మెయిన్ రోడ్డులో లేవా?చిన్న వ్యాపారి,దళిత మహిళ అక్కడ అంతఅవసరం కూడా లేదు!మరి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంఅంటే ఇదేనేమో?అందులో దళితమహిళ ఏదిఏమైనా ఇంత అన్యాయం తగునా?డ్రైనేజీకి అడ్డంగా ఉంటే తీసివేశానని,గురువారం కనీసం నోటీస్ కూడా ఇవ్వాకుండాకూల్చారని ఆవేదన వ్యక్తంచేశారు. మాకోడలికి ఆరోగ్యం బాగాలేకుంటే ఆసుపత్రికి వెళ్లానని నేనుఊర్లో లేనని సమయంలో నా చిన్న దుకాణం కూల్చడం వెనుక అంతర్యం ఏంటనీ ఆ కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.ఆర్–బి మెయిన్ రోడ్డుకాదు!కనీసం జిల్లా పరిషత్ రోడ్డు కూడా కాదు.ట్రాఫిక్ సమస్యల లేవు వాహనాల రద్దీ సలలే లేదు.ఎందుకు కూల్చారో అర్ధం కావడం లేదని వాపోయారు. ఎందుకు ఆచిన్నదుకాణం దళిత మహిళ పైఎందుకు అంతకక్ష సాధింపు చర్యలు చేపట్టారని పై అధికారులు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం పెద్దలు మంత్రులు,ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించాలని ఒక దళిత మహిళలకు జరిగిన అన్యాయంపై స్పందించాలని దుఃఖంతో విన్నవిస్తున్నారు. ఫ్రీజ్ కొన్ని సామాన్లు కల్లీపెల్లిగా పడి ఉన్నాయి.కొద్దిగా అవకాశం ఇచ్చి ఉంటే బాగుండునని అక్కడ కొందరుఅభిప్రాయం వ్యక్తం చేశారు.





# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు

**ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సీ.ఎం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్: అక్టోబర్ 10(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ గత నెల 29న స్వర్గస్తులు అవగా,శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న సీ.ఎంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అక్కడి నుండి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే భూపతిరెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీ.ఎం.రేవంత్ రెడ్డి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సీ.ఎం తో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,షబ్బీర్ అలీ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ,రాకేష్ రెడ్డి,అధికారులు, అనధికార ప్రముఖులు,ఆయా పార్టీల నాయకులు ద్వాదశ దినకర్మలో పాల్గొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని,హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు.సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా,విస్తృత స్థాయిలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.









## జిల్లా కాంగ్రెస్,నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు దరకాస్తులు స్వీకరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్10(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులను నియమించే ప్రక్రియలు ఎఐసిసి నుండి జిల్లాకు అబ్జర్వర్ గా నియమించిన రిజ్వాన్ అర్షద్,కర్ణాటక ఎమ్మెల్యే జిల్లాకు రావడం జరుగుతుంది.ఆయన ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకం ప్రక్రియ కొనసాగుతుంది.కావున జిల్లా కాంగ్రెస్ కమిటీ,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కావాలనుకున్న ఆశావహులు ఆదివారం 12-10-2025 ఉదయం లోపు మీ దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ భవన్ నందు సమర్పించగలరని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలిపారు.

## 'ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు జి.ఎస్.టి.2.0 దోహదపడుతుంది..'

### 'సూపర్ జి.జిస్.టి. - సూపర్ సేవింగ్స్' ఎగ్జిబిషన్ ప్రారంబించిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): రాజమహేంద్రవరం వాణిజ్య పన్నుల శాఖ వారి ఆధ్వర్యంలో- కోరుకొండ పశ్చిమ గోనగూడెం లోనూ.. సీతానగరం మండలం చిన్నకొండెపూడి గ్రామంలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా 'అపర్ణ ఏజెన్సీ' నందు ఏర్పాటు చేసిన 'గ్రాండ్ ఎలక్ట్రానిక్స్ గొప్ప తగ్గింపు ధరల ఎగ్జిబిషన్' ను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జి.ఎస్.టి. తగ్గింపు వల్ల ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. జివిస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ.15,000 ఆదా అవుతుందన్నారు. జి.ఎస్.టి. ను తగ్గించటం ద్వారా సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఒక పక్క సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ మరొక పక్క సూపర్ జివిస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






## డిప్లొమా కోర్సులలో ప్రవేశాలకు అక్టోబర్ 28 లోగా దరఖాస్తులు సమర్పించాలి

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం నందు డిప్లొమా ఇన్ అనేస్తేషియా టెక్నీషియన్ (30 సీట్లు), డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ (30 సీట్లు) రెండు సంవత్సరాల వ్యవధి గల కోర్సులలో చేరుటకు ఈ నెల 28 సాయంత్రం 5.00 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ చేసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపీసీ, ఇతర అర్హులైన అభ్యర్థులకు తదుపరి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు https://tgpmb.telangana.gov.in లో ఆన్లైన్ లో దరఖాస్తులు పూర్తి చేసి, దరఖాస్తు పత్రాన్ని ప్రింట్ తీసి ధ్రువపత్రాలు జతచేసి ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం వెబ్సైట్ https://gmckhammam.org సందర్శించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి

### సిపిఐ(ఎం) నాయకురాలు గుడిమెట్ల రజిత

### శ్మశాన వాటికను సందర్శించిన సిపిఐ(ఎం) బృందం



వైరా, నేటి శుభోదయ ::: పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, హనుమాన్ బజార్ బీసీలకు స్మశాన వాటిక రహదారి సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయిందని సిపిఐ(ఎం) వైరా పట్టణ నాయకురాలు గుడిమెట్ల రజిత అన్నారు. శుక్రవారం సిపిఐ(ఎం) బృందం వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శ్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా హనుమాన్ బజార్ స్మశాన వాటికకు రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేద కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే చందాలు వేసుకొని రహదారిని బాగు చేసుకుని దహన సంస్కారాలు చేస్తున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా దశల వారి ఆందోళనలో భాగంగా హనుమాన్ బజార్ స్మశాన వాటికకు దారిని ప్రభుత్వాధికారులు వేయడం జరిగిందని తెలిపారు. భూములకు విలువ పెరుగుతున్నా కొద్దీ ప్రజల్లో స్వార్థం పెరుగుతుందని, గుండ్రాతి మడుగు రెవెన్యూ పరిధిలో వైరా చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా అదికారులు కాపాడాలని అన్నారు. 2015 సంవత్సరం నుండి అనేక దఫాలుగా చెరువు చుట్టూ ఉన్న శిఖం భుములను ఆక్రమణకు గురికాకుండా చూడాలని సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ గురికావడం వల్ల ప్రజా అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా పోయాయని అన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్ల లతో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఇప్పటికైనా హనుమాన్ బజారుకు స్మశాన వాటికకు పర్మినెంట్ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని, స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. అవి సాధించేంత వరకు సిపిఐ(ఎం) పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములు, సభ్యులు దేవళ్ళ కృష్ణ, బత్తుల ప్రమీల, వల్లేపు ఏడుకొండలు, దేవళ్ళ మంగ, ఉప్పు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి

### కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: విద్యార్థినీ, విద్యార్థులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాలలో ఎన్ఎస్ఎస్, కల్చరల్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 6 నుండి 10 వరకు జరుగుతున్న ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, సానుకూల ఆలోచనా విధానం ప్రాముఖ్యతపై సూచనలు చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం" విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జెడ్. మార్జియనా, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సోమవారం నుంచి 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్

### నగర వ్యాప్తంగా రోడ్లను పూర్తిగా శుభ్రం చేయాలి

### 100 శాతం డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి

### ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటిసులు జారీ

### 15 రోజులలో ప్రధాన రహదారులపై గుంతలను తొలగించాలి

### పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై




మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు సోమవారం (అక్టోబర్ 13) నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ 10 రోజుల పాటు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయాలని, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జవాన్ నుంచి సహాయ కమీషనర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని, ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అదనపు లేబర్, ఎక్విప్మెంట్ అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. జవాన్ వారీగా రోజుకు ఏ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నారు తెలియజేసేలా ప్రొఫార్మా తయారు చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ సందర్భంగా శానిటేషన్ జవాన్, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జవాన్ తన పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఉదయం సకాలంలో రిపోర్ట్ చేసేలా చూడాలని, అందరికంటే ముందే జవాన్ వచ్చి ఫీల్డ్ లో ఉండాలని, వార్డు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలను 100 శాతం శుభ్రం చేయాలని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటిసులు జారీ చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ ఇసుక, కంకర వంటి నిర్మాణ పదార్థాలు ఉండటానికి వీలు లేదని అన్నారు. నగరంలో ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లను నీటితో కడిగి శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో హోటల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థలు బయట ఎక్కడైనా చెత్త వేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ద్వారా వచ్చిన మార్పు స్పష్టంగా తెలియజేసేలా రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రతి చోట శుభ్రం చేయడానికి ముందు, తర్వాత పరిస్థితులను వివరించేలా ఫోటోలు తీయాలని అన్నారు. 10 రోజులకు సంబంధించి జవాన్ కు కార్యాచరణ అందించాలని అన్నారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మన్యం రచయిత నూనె రమేష్!...

# చివరికి సమానమే!

వి.ఆర్.పురం,అక్టోబర్10(నేటి శుభోదయ ప్రతినిధి): అందరి జీవితాలు పోరాటాలే అందరి జీవితాలు సుఖ దుఃఖాల సమహారాలే ఆశలకి అసలుకి మధ్య నలిగే ప్రాణాలే నా కుటుంబం,నాపిల్లలు,నా



జీవితం అనుకుంటూ ముందుకు పోయే స్వార్ధ మనుషులమే అందరమని మన్యం రచయిత నూనె రమేష్, స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధితో కొన్ని విషయాలు సహజంగా చాలా మందిలో ఉండే ఆలోచనలు.ఎవడు ఏడిస్తే నాకేంటి

ఎవడు నవ్వితే నాకేంటి
ఎవడు చస్తే నాకేంటి
ఎవడు బ్రతికితే నాకేంటి
ఎవడు బాగుపడితే నాకేంటి
ఎవడు ఎదిగితే నాకేంటి
ఎవడు కృంగిపోతే నాకేంటి
ఎవడు ఏమైపోతే నాకేంటి,
నేను బాగుంటే చాలు

అన్నట్టు ఉంటాయని కానీ ఈ



మన్యం రచయిత నూనె రమేష్, అందుకు భిన్నమైన ఆదర్శాలు కలిగిన అద్భుతమైన వ్యక్తిత్వం కలిగిన సోషల్ వర్కర్ అనే చెప్పాలి.ఒక ప్రయివేట్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు.నాకెందుకలే అని ఉండే నైజం కాదు ఆయనది ఏదో సామాజిక మార్పుకోసం సామాజిక న్యాయం కోసం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం,ప్రతీ ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సమాజానికి తోడ్పడాలనేదే ఆయన సంకల్పం. మార్పు కోసం సోషల్ మీడియాలో అనేక ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు మన్యం రచయిత నూనె రమేష్,నాకంటే ఎవరు బాగుండొద్దు



నాకంటే ఎవరుబాగుపడొద్దు
అనే ఆలోచన కాకుండా
కష్టంలో ఉన్నోడికి తోచిన సహాయం
సంతోషంలో ఉన్నోడికి మరింత సంతోషం
బాధలోఉన్నోడికి చిన్న ఓదార్పు
గెలిచినవాడికి చిరుఅభినందన
ఓడినవాడికి చిన్న భరోసా
ఇచ్చి మనిషిగుణాన్ని
మానవత్వాన్ని మనిషి తనాన్ని, మంచి తనాన్ని పదిమందికి పంచే గొప్ప వ్యక్తిత్వం కలిగిన రచయిత రమేష్,ఏమార్గం ద్వారా ప్రజలకు సేవచేసే భాగ్యంకోసమో అందుకు కష్టమైనా ఇష్టంగాచేయడం మార్పుకోసం చేసే ప్రయత్నంలో ఇది ఒక భాగమే!



బ్రతికించే ప్రయత్నం చేద్దాం!.

మేడలు,మిద్దెలు,పూరి గుడిసెలు అన్నీ సమానం అయ్యేది మట్టిలోనే!

మట్టిమనని సమానంచేసేలోపే మనిషి మనిషిగా!తోటి మనుషులు అందరూ సమానంగా సామరస్యంగా బ్రతికే ప్రయత్నం చేద్దాంమని మన్యం రచయిత నూనె రమేష్,చేయని ప్రయత్నం లేదు. ఎన్నో సన్మానాలు, మరెన్నో అవార్డులు, ఐనా సంతోషం లేదు. ఆయన ఆశయాలను మార్పు కోసమేనని చెట్లను పెంచాలనే సంకల్పం, ప్లాస్టిక్ రహిత సమాజం ఆయన కోరుకునే ముఖ్యమైన అంశాలు. ఈ సందర్భంగా చెప్పారు.(మళ్ళీ ఆయన ఆశయాలతో కలుద్దాం)

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్బన్ అభివృద్ధి కై పలు వినతి పత్రాలు అందజేసిన ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: అక్టోబర్10(నేటి శుభోదయ): నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని ప్రధాన ప్రజా సమస్యలు,అభివృద్ధికి కావాల్సిన నిధుల పై దృష్టి సారిస్తూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమగ్ర ప్రణాళిక,అంచనాల వ్యయంతో వినతి పత్రాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అభిలాషను ప్రతిబింబించే కింది అంశాలను ప్రస్తావించారు: హౌసింగ్ - ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు ఐతే మా నిజామాబాదు అర్బన్ లో ల్యాండ్ కొరత వల్ల కేవలం 1757 మాత్రమే మంజూరు అయ్యాయి.మిగిలిన 1753 మంది లబ్ధిదారులకు ప్రభుత్వమే భూమిని కేటాయించి ఇళ్ల నిర్మాణం



చెప్పట్టాలని కోరడం జరిగింది. చంద్రశేఖర్ నగర్ కాలనిలో 4-5 ఎకరాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో 1753 మంది లబ్ధిదారులకు ఇండ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది. నాగారంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల మరమ్మతులకు గతంలో ఇచ్చిన 1.25 కోట్ల నిధులకు అదనంగా పనులు పూర్తి కావడానికి సరిపడా నిధులు మంజూరు చేయాలనీ కోరడం జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రి:అభివృద్ధికి నిధుల కేటాయింపు,ఆధునిక వైద్య పరికరాల సమకూర్పు,వైద్య సిబ్బంది నియామకం గురించి ప్రస్తావిస్తూ లేఖ ఇవ్వడం జరిగింది.

ఇంటిగ్రేటెడ్ స్కూల్:ఇందూరు నగరంలో 10-12 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి అనువుగా జీ.ఓ.లో మార్పులు చేసి అనుమతి ఇచ్చి స్కూల్ నిర్మాణం చెప్పట్టాలి అని విన్నవించడం జరిగింది.

సీడీపీ (%జణూ%):సుమారు రెండు సంవత్సరాలు గడుస్త ఉన్న నియోజకవర్గ అభివృద్ధికి సిడిపి నిధులు విడుదల కాలేదు.త్వరతిగతిన విడుదల చేయాలనీ కోరడం జరిగింది.

ఎస్డీఎఫ్ నిధులు:నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.10 కోట్లు రూపాయలతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ వెంటనే కేటాయించాలి అని కోరడం జరిగింది.

మున్సిపల్ అభివృద్ధి:నియోగకవర్గంలోని పార్కులు,రోడ్లు,జంక్షన్ అభివృద్ధి పనుల కోసం రూ.99.78 కోట్ల ప్రణాళిక సిద్ధం చేసి పనుల జాబితాను సమర్పించడం జరిగింది.వాటికి అవసరం అయ్యే నిధులు వెంటనే విడుదల చేయాలనీ కోరడం జరిగింది.

బస్ స్టాండ్:ఇందూరు నగర బస్సు స్టాండ్ లో ఆధునిక సౌకర్యాలతో మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.

ఐటీ హబ్:ఖాళీ పోస్టులను భర్తీ చేసి లీడింగ్ లో ఉన్న నూతన కంపెనీలను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించడం జరిగింది.

నిజామాబాద్ అర్బన్ ప్రజల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

## 'మానవతా దృక్పథంతోనే రాష్ట్రంలో వైద్య ఖర్చులు భారమైన పేదవారికి భరోసాగా సీఎం సహాయనిది

### రూరల్ మండలంలో 23 మంది లబ్ధిదారులకు 13,02,996 - లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి..



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా సీఎం సహాయనిది అందుతుందని, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ధవలేశ్వరం గ్రామంలో అదే గ్రామానికి చెందిన సొంది ఇందిరాకు 33147–, నీలాపు మంజులాకు 51,310–, మానేపల్లి రాఘవేంద్రకు 25,773–, కామిడీ లక్ష్మికి 35,000–, బొమ్మూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి మారయ్యకు 36,300–, చింతలపూడి వెంకటలక్ష్మికు 25,166–, ఓలి శ్రీనివాస్ కు 36,084–, హుకుంపేట గ్రామానికి చెందిన వెంచలపు గంగకు 61,700–, కాతేరు గ్రామానికి చెందిన దొండపాటి రాజ్యలక్ష్మికి 36,192–, దుక్కిపాటి వరప్రసాద్ కు 26,500–, సంపత్ స్వామినాథకు 48,184–, నడిపల్లి ధనలక్ష్మి అంజలికి 28,400–, చింతా లక్ష్మికి 25,000–, పెదపూడి తాతారావుకు 1,16,274–, కొంతమూరు గ్రామానికి చెందిన సుంకర చందు బాబుకు 1,70,089–, కొవ్వాడ సత్యనారాయణకు 60,524–, నెక్కంటి రంగారావుకు 1,40,171–, పిడుంగోయ్యి గ్రామానికి చెందిన గోదాడ రాంబాబుకు 37,205–, ప్రగడ నవీన్ కు 51,084–, సాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన ఎం.ఝాన్సీ భవానికి 44, 729–, తొర్రేడు గ్రామానికి చెందిన గోశాల శ్రీనివాస్ కు 38,727–, దండమూడి వీరావతికి 45,437– మల్లిన గంగాభవానికి 1,30,000– మొత్తం రూరల్ మండలంలో 23 మంది లబ్ధిదారులకు 13,02,996– లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ, ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముందుకు వెళుతుందని గోరంట్ల అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో 212 మంది లబ్ధిదారులకు 2.5 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, తలారి మూర్తి, పుక్కళ్ళ రాజు, భీమరశెట్టి రమేష్, మార్ని దొరబ్బాయి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.





## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న

### సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి.

### దికే.సూర్యం,టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 10 (నేటి శుభోదయ): ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సమావేశం కోటగల్లిలోని శ్రామిక భవన్ లో జరిగింది.అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో ఎన్నికల నోటిఫికేషన్ ను వాయిదా వేసిన ప్రభుత్వాలు,ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును ఇప్పటికీ అమలు చేయకపోవడం పాలకుల ద్వంద నీతిని తెలియజేస్తుందన్నారు.సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వానిదని,అమలు చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదన్నారు.దేశంలో,రాష్ట్రంలో సంఘటిత,అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.అతి తక్కువ వేతనాలు కూడా నెలల తరబడి జీతాలు పెండింగులో పెట్టడం కార్మికులను హింసించడమే అవుతుందన్నారు.ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్,ఇతర ఇన్సూరెన్స్ సౌకర్యాలు కూడా కార్మికులకు సక్రమంగా అమలు కాకపోవడం అన్యాయమన్నారు.కేజీబీవీ,మోడల్ స్కూల్ హాస్టల్స్,యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్,మున్సిపల్,గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ,హాస్పిటల్,ఆశ,అంగన్వాడి,మధ్యాహ్న భోజనం కార్మికులు,ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం,ఏజెన్సీల కాంట్రాక్టర్లు తక్కువ వేతనాలు ఇస్తూ,పని భారం పెంచి తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు.అవుట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి,ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేయాలన్నారు.ఆటో,హమాలీ కార్మికులకు సామాజిక భద్రతను కల్పించాలని,సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ప్రెస్ మీట్ లో టీయుసీఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వి.కృష్ణ,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్,జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్,జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి,జిల్లా నాయకులు మురళి,కిరణ్,లింగం,గంగాధర్,మక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నీ

### ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### నిర్వాహకులైన మాజీ ఎమ్మెల్సీ బాలసానికి అభినందన

### కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన రామసహాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటి విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని మరింతగా పెంపొందించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో బాలసాని సన్యాసయ్య మెమోరియల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నచ్చిన క్రీడలో సాధన చేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని, ప్రపంచంతో పోటీపడేలా నూతన క్రీడా విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గెలుపోటములను పట్టించుకోవద్దని ఆత్మవిశ్వాసంతో, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఇంత చక్కటి టోర్నీని ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ను ఎంపీ అభినందించారు. అసోసియేషన్ బాధ్యులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి, డాక్టర్ రవి మారుతి, కాంగ్రెస్ జిల్లా నాయకులుకొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, టీపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# దక్షిణ అయోధ్యకు "నూతన" శోభ

### భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

### ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

### టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ౧– సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి"తుమ్మల" సమీక్ష

హైదరాబాద్, నేటి శుభోదయ ::: దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

#### మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం

"ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు



ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.



#### ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన



ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. "భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు" అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

#### భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

#### అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

#### రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు. ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. "సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

## మొక్కలను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి : వడ్డెబోయిన



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో గల గాంధీ పార్కులో వడ్డెబోయిన నరసింహారావు సారథ్యంలో 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్లను నాటారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన నరసింహారావు మాట్లాడుతూ మాతా శ్రీ అంబా భవాని కమిటీ వారు బావ సార్ క్షత్రియ మండలి వారు జమ్మి చెట్లను గాంధీ పార్కులో నాటించాలని కోరగా గాంధీ పార్కులో జమ్మి చెట్లను నాటడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం నగరంలోని వివిధ మున్సిపల్ పార్కులలో ఉద్యావన శాఖ అధికారులు అన్ని రకాల మొక్కలతోపాటు జమ్మి చెట్లకు కూడా ప్రాధాన్యత ఇస్తూ విరివిగా పార్కులలో గాని బహిరంగ ప్రదేశాల్లో గాని జమ్మి చెట్లను నాటుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బావ సార్ క్షత్రియ మండలి అధ్యక్షులు గోజే శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గుజ్జురు రవి, మందిర కమిటీ సభ్యులు గుజ్జురు శ్రీనివాసరావు, మహేంద్రకర్ శ్రీను, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, డివిజన్ నాయకులు అనిశెట్టి గిరి, గార్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీలో!...

### తెలుగుదేశం పార్టీఆధ్వర్యంలో గ్రామసభ!...



వి.ఆర్.పురం, అక్టోబర్ 10(నేటి శుభోదయ ప్రతినిధి): ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న మౌలిక సదుపాయాలపై శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి జమాల్ ఖాన్, ఉపాధ్యక్షులు ఎం.డి జహంగీర్, ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సభ నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మఠం భాస్కర్ల ఆదేశానుసారం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా ప్రజాసమస్యలపై ప్రజలను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య, రోడ్లు, మారుమూల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం తదితర సమస్యలపై చర్చించడం జరిగిందని వివరించారు. సమస్యలపై సంబంధిత అధికారులను వివరణ కోరుతూ త్వరలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పంచాయతీలోని గ్రామాల్లో నెలకొన్న అనేక రకాల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, సీనియర్ నాయకులు కనితి వెంకయ్య, జోగారావు,ముర్రం సీతారామయ్య,వల్లాల రెడ్డి, పి సాల్మన్ రాజు,మంగ వేణి,భూక్య మోహన్, పాల్గొన్నారు.



## గ్రీస్ లో ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలి

### – జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో 1000 విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా గ్రీస్ లో హొటల్ మేనేజ్మెంట్ డిప్లొమా/డిగ్రీ కలిగిన వారికి, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధృవీకరణ పొందిన అభ్యర్థులకు హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు వేతనం 92 వేల నుంచి లక్షా 22 వేల రూపాయల వరకు అందుతుందని, గ్రీకు భాషలో పరిజ్ఞానం అవసరం లేదని, ఆంగ్ల భాష పరిజ్ఞానం తప్పనిసరి అని, ఉద్యోగదారునికి ఉచిత వసతి, భోజనం, భీమా కల్పించునున్నట్లు అదనపు పని గంటలకు ప్రతి గంటకు 20 శాతం అదనపు వేతనం అందించబడుతుందని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తు, రెజ్యూమ్ లను tomcom.resume@gmail.com కు మెయిల్ చేయాలని మరిన్ని వివరాలకు 9440052081, 9440051452 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రికి నిజామాబాద్ జిల్లా సమస్యలు పరిష్కరించలని కోరిన బీజేపీ ఎమ్మెల్యేలు,జిల్లా అధ్యక్షుడు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 10 (నేటి శుభోదయ): శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి,ధన్‌పాల్ సూర్యనారాయణ,ఇద్దరు ప్రధాన కార్యదర్శులతో కూడిన బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాదు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో కలవడం జరిగింది.ఇటీవల నిజామాబాదులో నిర్వహించిన ఆర్ఓబి వద్ద ధర్నాలో ప్రధానమంత్రి నిధులతో ఆమోదం పొందిన పనులు ఆలస్యమవుతున్నాయని,జిల్లాలో అభివృద్ధి స్తబ్దత చెందిందని బీజేపీ నేతలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ధర్నా తరువాత ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని ప్రకటించడంతో,ప్రభుత్వం చర్చలకు సిద్ధమై,5 మంది ప్రతినిధి బృందానికి సమావేశ అనుమతి ఇచ్చింది.సమావేశంలో నేతలు జిల్లాలోని ప్రధాన సమస్యలను వివరించారు.ముఖ్యంగా:



మాధవనగర్,బోధన్,ఆర్మూర్ ఆర్ఓబి ల నిర్మాణం తక్షణం ప్రారంభించాల్సిన అవసరం ఉందని సూచించారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారికి తక్షణ సహాయం అందించాలని,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి దారుణంగా ఉందని,కట్టడం పూర్తయినా అందజేయకపోవడం వల్ల ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.జిల్లా ముఖద్వారం అయిన మాధవనగర్ రైల్వే బ్రిడ్జ్ ప్రాంతం పూర్తిగా దెబ్బతింది.వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పాడైపోతున్నా ప్రభుత్వం కనీసం విచారణకు కూడా రాలేదు.ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ ప్రభుత్వం మీద బీజేపీ తీవ్రంగా పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. "జిల్లా ప్రజల కోసం మేము ఎప్పుడూ రోడ్డుపైనే ఉన్నాం.మాకు రాజకీయ లాభం కాదు,ప్రజా ప్రయోజనం ముఖ్యం.రైతు,కూలీ,నిరుపేదలకు న్యాయం జరగకపోతే భారీ స్థాయిలో బీజేపీ ఆందోళనలు,ధర్నాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం.నిజామాబాదును అభివృద్ధి పథంలోకి తీసుకురావడం బీజేపీ బాధ్యతగా భావిస్తోంది." "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా సమస్యలను సమగ్రంగా వివరించాం.ఇప్పుడు ఆయన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ప్రభుత్వం నిజాయితీని నిరూపించే పరీక్ష అని అన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

### పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: అక్టోబర్ 10(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ఠ బందోబస్తు మధ్య ఆహ్వానించారు.అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మొహమ్మద్ అలీ షబ్బీర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,ధన్పాల్ సూర్యనారాయణ,రాకేష్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్,రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవాత్రి అనిల్,డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి,ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,మాజీ ఐసీడీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,ఉమ్మాజీ నరేష్,నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అధికారులు, పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుని,హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.



## నూతన వధువును ఆశీర్వదించిన పెద్దలు!...



వి.ఆర్.పురం,అక్టోబర్10(నేటి శుభోదయ ప్రతినిధి)వరరామచంద్రాపురం,మండలం రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో!శుక్రవారం. మోడెం శ్రీను,చిట్టి,దంపతుల కుమార్తె నిఖిత పెళ్లి వివాహావేడుక జరిగింది.పార్టీ నాయకులు, పార్టీలకు అతీతంగా హాజరై వధువును ఆశీర్వదించారు. గ్రామ



పెద్దలు సీనియర్ రాజకీయ ఉద్దండులు పంకు శ్రీరామూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, స్థానిక రేఖపల్లి ఎం.పి.టి.సి, బంధం విజయలక్ష్మి,జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,(బాలు)మండల నాయకులు బంధం రాజు,చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు, రెడ్డి మల్ల శ్రీను, మోడెం నరేష్, వి.ఆర్.పురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు, మండల సెక్రెటరీ ఉయ్యక రత్తయ్య. నాయకులు సోంది నాగేశ్వరావు, కూనవరం మండలం నాయకులు కారం దారయ్య, జిల్లా నాయకురాలు బుర్ర కామేశ్వరి, మోడెం రాజేష్, హాజరై నూతన వధువును అక్షతలువేసి ఆశీర్వదించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



నేలకొండపల్లి, నేటి శుభోదయ : మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కొత్తకొత్తూరు సబేస్టేషన్ పరిధిలో మరమ్మత్తులు మరియు చెట్ల కొమ్మలు నరికివేయటం కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, కోనాయిగూడెం గ్రామాలలో విద్యుత్ కు అంతరాయం కలగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావునా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## శంషాబాద్ రన్వే పై మా రన్‌వేపై ఆంటోనోవ్ ఎన్ ఎ-124 రుస్లాన్‌ను ఆతిథ్యనికి స్వాగతం

### ఆర్జిఐఏ అధికార వర్గం.



రాజేంద్ర నగర్,అక్టోబర్10(నేటి శుభోదయ): మా రన్‌వేపై ఆంటోనోవ్ ఎన్ ఎ-124 రుస్లాన్‌ను ఆతిథ్యం ఇచ్చినందుకు మేము గర్విస్తున్నాము.ఇది మా అత్యాధునిక సౌకర్యాలు,కార్గో సామర్థ్యాలకు నిజమైన నిదర్శనం,అటువంటి స్కై జెయింట్‌ను



స్వీకరించడానికి సిద్ధంగా ఉంది,ప్రపంచంలోని అత్యంత డిమాండ్ ఉన్న రవాణా అవసరాలకు మద్దతు ఇవ్వడంలో ఆర్జిఐఏ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. దాని నాలుగు శక్తివంతమైన టర్బోఫ్యాన్ ఇంజిన్లు,సాటిలేని పరిధి,అసాధారణమైన వాటి కోసం నిర్మించిన డిజైన్‌తో,ఆంటోనోవ్ ఏ ఎన్-124 రుస్లాన్ కేవలం ఎగరదు.ఇది అసాధ్యమైన వాటిని కదిలిస్తుందన్నారు.సైనిక కార్యకలాపాల నుండి మానవతా సహాయం వరకు,ఇది ఖండాల అంతటా ప్రపంచంలోని భారీ ఆశలను మోస్తుందన్నారు.ఈ స్కై జెయింట్ మా రన్‌వేను అలంకరించిన సంగ్రహావలోకనం ఇక్కడ ఉందన్నారు.విమానయాన ప్రియులను విస్మయానికి గురిచేసిన అరుదైన దృశ్యం ఆర్ జిఐఏ అధికార వర్గాలు సూచించాయి.!

## 11న అంగరంగవైభవంగా రాయదుర్గంలో మల్కంచెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట..



శేరిలింగంపల్లి నేటి శుభోదయం ప్రతినిధి.. : శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీ శనివారం రోజు న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు, పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అదృష్టం నోచుకోగలరని




రాయదుర్గం బస్తీ ప్రజలు కోరుతున్నారు. అలాగే అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, ఎం ఆర్. ఓ పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బంది కి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం నందు నూతనంగా నిర్మితమైన దేవాలయంలో, స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర, దక్షిణాయము, శిరదృతువు ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం రోహిణి నక్షత్రయుక్త వృచ్చిక లగ్నమందు 11-10-2025 ఉ. 9.05 ని.లకు శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ట జరుపబడును ఈ దైవ కార్యక్రమం నందు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని రాయదుర్గం వాస్తవ్యులు తెలిపారు.10-10-2025 శుక్రవారం రోజున ఉదయం 6 గం.ల సాయంత్రం పూజా శయ్యాది వాసం, హారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద వితరణ జరుగును.అలాగే 11-10-2025 శనివారంఉదయం 6 గంటలకు గణపతి పూజ,మండప పూజ, హెూమంశ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనం అభిషేకం,హారతి,అర్చన,నివేదన, మంత్రపుష్పంపూర్ణాహుతి హెూమం,తీర్థప్రసాద వితరన 4 గంటలకు బోనాల కార్యక్రమం జరుగుతుంది.గణపతి పూజ, మండప పూజ, హెూమం, ద్విధివాసం, హెూమం, పుష్పాదివాసం హెూమం ఫలాదివాసం హెూమం, హారతి తీర్థప్రసాద వితరణ లో భక్త మహాశయులు పాల్గొనీ విజయవంతం చేయవలసింది గా రాయదుర్గం వాస్తవ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

## మియాపూర్ డివిజన్ బిజెపి యువమోర్చా కమిటీ సమావేశం..



శేరిలింగంపల్లి నేటిశుభోదయ ప్రతినిధి..: మియాపూర్ డివిజన్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ పార్టీ కార్యాలయంలో, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు డివిజన్ కమిటీలు, శక్తి కేంద్రాల ఏర్పాటు పూర్తి స్థాయి మోర్చా కమిటీలు (బి జె వై ఎం, ఓ బి సి, ఎస్టీ, ఎస్సీ, మహిళా) పూర్తిచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సెక్రెటరీ ,మియాపూర్ డివిజన్ ఇన్చార్జిగా మాణిక్ రావు హాజరై, అన్ని మోర్చా కమిటీలను సాంకేతికంగా పూర్తి చేశారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జి ఎస్ టి తగ్గింపులపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం, రాబోయే రోజుల్లో పార్టీ ప్రతిష్టను పెంచడానికి కృషి చేయాలని పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్ కుమారస్వామి, విజేందర్, పట్టాభిరామ్, ప్రభాకర్ రావు, పారానంది నాగులు, డి.చందు మియాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య, సురేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కోడెల్ ప్రసాద్ మోర్చా అధ్యక్షులు: మన్యం బాలు, రవీందర్, మాధురి,ఇతర సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మియాపూర్ డివిజన్ లో పార్టీ కృషి, మోర్చా కార్యకలాపాలను సమగ్రతతో నిర్వహించడం, యువత, మహిళా ఓటర్లతో కూడిన ప్రజలలో అవగాహన సృష్టించడం, భవిష్యత్ ఎన్నికలలో ప్రాభావాన్ని పెంచడం లక్ష్యంగా ఉన్నదనీ ఈ సందర్భంగా తెలిపారు.

# మంథని ఎమ్మెల్యే కల్లు తాగి మానిఫెస్టో రాయచ్చు

### బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన రేవంత్ సర్కార్

### బీసీ మంత్రులై సీఎం కు -మంత్రి దుద్దిళ్ల కు వత్తాసు పలుకుడా

### రిజర్వేషన్ లేటైనా డిక్లరేషన్ అంశాలు అమలు చేయచ్చుగా

### రాబోయే రోజుల్లో బీసీలతోనే కాంగ్రెస్‌కు భూస్థాపితం తప్పదు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, అక్టోబర్-10, నేటిశుభోదయ:: బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో పాటు మానీఫెస్టోను రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అనాడు కల్లు తాగి మానీఫెస్టో రాసి



ఉండవచ్చని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని పూలే చౌక్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే పాదాలకు పూలు వేసి నివాళులు అర్పించి అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ... బీసీల రిజర్వేషన్‌లను 42శాతం ఇస్తామని ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో గొప్పగా కామారెడ్డిలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య తీసుకువచ్చి సభ నిర్వహించి అనేక విషయాలను ప్రకటించారన్నారు. ఒక్క బీసీ డిక్లరేషన్ 42శాతమే కాదు అనేక విషయాలను పొందుపర్చారని ఆ మానీఫెస్టోకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ చైర్మన్ అయితే రేవంత్‌రెడ్డి నాయకుడని అన్నారు. అయితే ఇప్పటి వరకు మానీఫెస్టో అమలు కాకపోవడాన్ని చూస్తుంటే కల్లు తాగి మానీఫెస్టో రాసిండా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో 42శాతం రిజర్వేషన్‌లు ఆరు నెలల్లోనే పెంచుతామని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు., రిజర్వేషన్‌ల విషయంలో అనేక ఆంక్షలు ఉండవచ్చని, రాజ్యాంగ బద్దంగా ఆలస్యం కావచ్చన్నారు. కానీ ఆరు నెలలలో ఎందుకు ప్రయత్నం చేయలేదని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టుల్లో 42శాతం రిజర్వేషన్‌లు, బీసీ చిరు వ్యాపారులకు వ్యాపారాలు చేసుకునేందుకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి 22నెలలైనా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు, కేవలం ఇటు ప్రజలను అటు బీసీలను మోసం చేయడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లు కుట్ర చేశారన్నారు. అంతేకాకుండా జనగామ జిల్లాకు సర్వాయి సర్దార్ పాపన్న పేరు పెడుతామని చెప్పిండ్లని, కానీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న మహేష్‌కుమార్ గౌడ్ మాత్రం ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గౌడ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీసీలు అయామకులు, తెలివితక్కువ వాళ్లని గ్రహించిన కాంగ్రెస్ 78ఏండ్ల తర్వాత కూడా భయపడకుండా రాజ్యం ఏలుతున్నారని అన్నారు. ఆనాడు సీఎం కేసీఆర్ హాయాంలో గౌడలకు మద్యం షాపుల్లో 15శాతం రిజర్వేషన్‌లు ఇచ్చారని, ప్రస్తుతం 25శాతం ఇస్తామని గొప్పలు చెప్పిండ్లే కానీ ఎక్కడా అమలు చేయలేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అంతేకాకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హాయాంలో మంథని ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ తనను సాధించాలని బీసీలను ఉసి గొల్పాలనే ఆలోచనతో మున్నూరు కాపు కార్పోరేషన్ కోరుకుంటున్నారని అన్నాడే తప్ప కావాలని చెప్పలేదన్నారు. అయినా బీసీ నాయకులు మాసారు గొప్పోడంటూ పాలాభిషేకాలు, సన్మానాలు చేశారన్నారు. కులగణన గొప్పగా చేశామని బీహార్‌లో చెప్పుకుంటూ అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని, కర్ణాటక, అస్సాం, తెలంగాణాలో మోసం చేస్తే మహారాష్ట్ర, హరియాణాలో ముఖం చెల్లని కాంగ్రెస్ ప్రస్తుతం బీహార్‌ను మోసం చేయాలని చూస్తుందన్నారు. ఆనాడు అర్డినెన్స్ తీసినం సరిపోతదని చెప్పి మళ్లీ గవర్నర్ దగ్గర ఉందన్నారని, మళ్లీ అది సరిపోతలేదని అసెంబ్లీలో బిల్లుపెట్టి ఇది పక్కగా ఉందని మంథని ఎమ్మెల్యే మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీల్లో ఒక్కో మంత్రి ఒక్కో విదంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆరు నెలల్లో బీసీ డిక్లరేషన్ 42శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని 22నెలలైనా అతీగతీ లేదని ఆయన విమర్శించారు. ఇంత పెద్ద బీసీ సమాజాన్ని చులకనగా చూస్తున్నారంటే అందుకు దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబం ఈ సమాజాన్ని మాయచేసి వాడుకుంటుందని, ఎదిగిన వాళ్లను అణిచివేస్తూ అధికారం చేజిక్కించుకున్నారని అన్నారు. అయితే బీసీ సామాజికవర్గానికి చెందిన వారు మంత్రులుగా ఉండి కూడా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లకు వత్తాసు పలుకడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌పై ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పితే రేవంత్‌రెడ్డితో ఉండే వ్యక్తి కోర్టుకు పోయాడని, ఈ విషయంపై మంత్రి పొన్నం ఎందుకు మాట్లాడటం లేదన్నారు. చట్టాలు, మానీఫెస్టోలు తయారు చేస్తూ గొప్పోళ్లుగా కీర్తించబడుతుంటే మంత్రులై ఉండి కోర్టుకు పోయి అబాసుపాలు అవుతారా అని అన్నారు. రిజర్వేషన్‌లో ఆలస్యం అయినా మిగిలిన అంశాలను అమలు చేయచ్చు కదా అనిప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్ట్‌లో రిజర్వేషన్, బ్రాండి షాపులో 25శాతం కు ఇబ్బంది ఏంటన్నారు. తమ మంత్రులను సైతం మోసం చేసే చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లదే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్ అంతా మోసమేనని, దుద్దిళ్ల సొంత డిక్లరేషన్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు. ఆనాడు పూలేను, అంబేద్కర్‌ను ఈ సమాజానికి అర్థం కాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీనేనని, అప్పటి నుంచి ఇప్పటి వరకు బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీసీలతో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాకతప్పదని ఆయన హెచ్చరించారు.

## కెఎల్ యులో ఘనంగా ప్రారంభమయిన సమ్యక్ 2025 వేడుకలు.



తాడేపల్లి నేటి శుభోదయ అక్టోబర్ 10: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ స్థాయి టెక్నో-మేనేజ్‌మెంట్ ఫెస్ట్ సమ్యక్-2025 ని నిర్వహిస్తుందని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ తెలిపారు. ఈ ఉత్సవానికి . రాష్ట్ర క్రీడల అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరయి శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రోజంతా వర్శిటీ ప్రాంగణం విద్యార్థులతో నిండిపోయింది. దీంతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల భాగస్వామ్యంతో జాతీయ టెక్నో-మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఘనంగా జరిగతింది. వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో-వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, సమ్యక్ చైర్మన్ డాక్టర్ కె. రాజశేఖర్ రావు, డాక్టర్ ఎ. శ్రీనాథ్, డాక్టర్ మాధవ్, కన్వీనర్లు డాక్టర్ వి. రాజేష్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం. కిషోర్ బాబుతో పాటు ఇతర సీనియర్ నిర్వాహకులు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థి నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథి అనిమి రవి నాయుడు మాట్లాడుతూ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటిస్తూ వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే జాతీయ స్థాయి వేదికను సృష్టించినందుకు కెఎల్ విశ్వవిద్యాలయాన్ని ప్రశంసించారు. విద్యార్థులు అనుకూలమైన, సరసమైన, స్కేలబుల్ పరిష్కారాలను నిర్మించాలని కోరారు. ప్రముఖులు ఉత్సవ సావనీర్‌ను విడుదల చేసి, కార్యక్రమాల అమలుకు వారి సహకారానికి కోఆర్డినేటర్లు, వాలంటీర్లకు గుర్తింపులను అందజేశారు. ఎపి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన క్వాంటం మిషన్, ఎఐ ఇంపెటస్, ఉపాధి కల్పనపై దృష్టి సారించిన ముఖ్యాంశాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజన్ , కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క సారూప్య దృక్పథం ఒకదానికొకటి సరిపోయే విధంగా ఉన్నాయన్నారు. క్రీడల చొరవలలో వర్శిటీ ప్రయత్నాలకు సాప్ ద్వారా కెల్ విశ్వవిద్యాలయానికి మద్దతును కూడా అందించారు. ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, నైపుణ్యాలను ప్రశంసించారు. యువ విద్యార్థులు, భవిష్యత్తు నైపుణ్యాలను మెరుగుపరుచుకునే ఆవశ్యకత గురించి వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జీ యొక్క వికాసిత్ భారత్ విజన్ 2047 ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు యొక్క స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్, ఎఐ జెన్ యుగంలో ఊహించలేని అనేక అవకాశాల కోసం మార్గం సుగమం చేస్తాయని, ఎపి ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు రాబోయే సంవత్సరాల్లో ఈ విజయవంతమైన విజన్ ప్లాన్‌లో భాగస్వామ్యమయ్యే వారు విద్యార్థులందరూ అత్యాధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని, ఎఐ, విఎల్ ఎస్ఐ , రోబోటిక్స్ , డ్రోన్ టెక్నాలజీస్ , హైడ్రోఫోనిక్స్ మొదలైన అన్ని సాంకేతికతలతో పాటు వారిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్ధ సారధి వర్మ, ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ కె రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, సమ్యక్ చైర్మన్లు కలిసి ముఖ్య అతిథి అనిమి రవి నాయుడిని ఘనంగా సత్కరించారు. యూనివర్సిటీ క్యాంపస్ లో జరుగుతున్న ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, స్టాల్స్ , వివిధ కార్యక్రమాలను చూసేందుకు తోడుగా నడిచారు. సమ్యక్ 2025లో ఎపి, టిఎస్ ఇతర భారతీయ రాష్ట్రాల నుండి మొత్తం 25 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### అద్భుతంగా మొదటి రోజు కార్యక్రమాలు ..

జనసందోహం రోజంతా 23 రాష్ట్రాల నుండి 25 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ ఎక్స్ పో ఎఐ, ఎంఎల్, మొబిలిటీ, హెల్త్-టెక్, అగ్రి-టెక్, స్థిరత్వం, ఎంబెడెడ్ సిస్టమ్‌లలో 450 పైగా విద్యార్థుల ఆవిష్కరణలు ప్రదర్శనలో ఉన్నాయి. పరిశోధన పత్రాలు, పోస్టర్లు, సమస్య-ఆధారిత అధ్యయనాలు, నమూనాలను ప్రదర్శించే వర్ధమాన పరిశోధకుల 3 వేల కంటే పైగా ప్రదర్శనలను విద్యార్దులు పకనదర్శనలను ప్రదర్శించారు. వర్క్ షాప్‌లు, కార్యక్రమాలు అత్యాధునిక సాధనాలు, ఫ్రేమ్‌వర్క్ లు, కెరీర్ నైపుణ్యాలపై పరిశ్రమ మార్గదర్శకులు, అధ్యాపకులు నిర్వహించిన 256 పైగా ఆచరణాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సులర్ డాక్టర్ పార్ధ సారది వర్మ మాట్లాడుతూ అనుభవపూర్వక ఫలితాల ఆధారిత అభ్యాసంపై విశ్వవిద్యాలయం దృష్టిని హైలైట్ చేయగా, ప్రో-వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్ ప్రాంగణ విద్యాభ్యాసాన్ని పరిశ్రమల అంచనాలతో అనుసంధానించడంలో సమ్యక్ పాత్రను నొక్కి చెప్పారు. జాతీయ నైపుణ్య ప్రాధాన్యతలతో ఈ ఉత్సవం యొక్క సమలేఖనాన్ని డాక్టర్ కె. రాజశేఖర్ రావు నొక్కి చెప్పారు. సమ్యక్ ఛైర్మన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ బహుళ వేదికలలో సజావుగా నిర్వహించినందుకు భాగస్వామ్య సంస్థలు, అధ్యాపకులు, వేలాది మంది విద్యార్థి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రోజంతా, కారిడార్లు, మైదానాలు ప్రత్యక్ష ప్రదర్శనలు, ప్రోటోటైప్ పరీక్ష, హ్యాక్-స్టాల్స్ , పీర్ సమీక్షలతో నిండిపోయాయి. నిపుణుల జ్యూరీలు కొత్తదనం, సాంకేతిక లోతు, వినియోగదారుల ప్రభావం, స్కేలబిలిటీపై ప్రదర్శనలను మూల్యాంకనం చేయగా, వర్క్ షాప్‌లు జెనరేటివ్ ఎఐ, క్లౌడ్, డెవ్‌ఆప్స్, సైబర్ సెక్యూరిటీ, డిజైన్ థింకింగ్, రోబోటిక్స్, ఎఆర్, విఆర్, డేటా ఇంజనీరింగ్‌పై కార్యక్రమాలతో వర్శిటీలోని హాళ్లన్నీ నిండిపోయాయి.

# బీసీల పట్ల రెడ్డి సామాజిక వర్గంకి పక్షపాతం ఎందుకు ?

### ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్.

### 50 శాతం రిజర్వేషన్ దాటకూడదని రాజ్యాంగంలో లేదు.

### 42 శాతం బీసీ రిజర్వేషన్ రెడ్డి సామాజిక వర్గం అడ్డుకోవడం ఏంటి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 10: మంచాల మండలం స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ జీవో జారీ చేసింది కావాలని కొంతమంది వ్యక్తులు హైకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు ఆ అని నిరసిస్తూ జీవో జారీచేస్తేవెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసివెంటనేఎన్నికలునిర్వహించాలని డిమాండ్ చేస్తూమంచాలమండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంఎదుటరహదారిపై ప్రజాసంఘా లఅధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలోవివిధ సంఘాల నాయ కులతో కలిసి ఆందోళన చేశారు ఈ సందర్భంగాప్రజాసంఘాలనాయకుడు కంబాలపల్లిభాస్కర్ మాట్లాడుతూ,బీసీ సంఘాలు ఎస్సి దళిత సంఘాలు ఆధ్వర్యంలో బీసీలకు 42%రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం ఎన్నికలుజర పాలని ఎన్నికలషెడ్యూల్ విడుదల, చేసినప్పుడు కొంతమంది స్వార్థనాయకులు హైకోర్టులో పిటిషన్,వేసిబీసీలకునోటికాడిబుక్కలాక్కొని ఎన్నికలు నిలిచి పోయేలాస్టే తీసుకున్నారుఇది అప్రజాసామికం లభారతరత్న బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లుకల్పించిబీసీ లకుఆరోజుఅనుకులాంగా 27'/.అనుకూలంగా ఈరోజు70శాతంఉన్నబీసీలు42 శాతం కల్పిస్తే వీరికివచ్చినబాధ ఏమిటిబీసీలలోఐక్యమత్యంలేకపోవడమే దీనికి కారణం బీసీ బిడ్డలారా మన అందరంఎస్సీ ఎస్టీబీసీఅందరం రాజ్యాధికారం దిశగామనమందరం ముందుకుపోవాల్సిన అవసరం ఉన్నది బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకు న్నఆశయం కొరకు ముందుకువెళ్లాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు కలిసి ముందుకు వెళ్లాలనిసమయంఆసన్నమైందివడ్డించేవాడు మనవాడు అయితేఈడబ్ల్యూఈఎస్,రిజర్వేషన్లకు 15శాతం ఉన్నమంది10% రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం 8/1/ 2019 నకేంద్రమంత్రి మండలిఆమోదంపొందినది మరుసటి నాడు 9/ 1/2019 లోకసభలో బిల్లుప్రవేశపెట్టినారు,నాలుగుగంటలచర్చతోనేబిల్లుఆమోదం పొందింది10/01/2019103వరాజ్యాంగసవరణఅనంతరంరాజ్యాంగ సవరణఅనంతరం12/1/2019రోజునఆమోదంపొందింది14/1/2019 నాడు అమల్లోకి వచ్చింది ఎవరు కోరకుండాపోరాటంచేయకుండా ఈడబ్ల్యూఎస్,ఈరిజర్వేషన్లుఇచ్చారుఇప్పుడు 70 శాతం ఉన్న బీసీలు 42 శాతంవాటాలఅడుగుతేదీని మీదకోర్టుకువెళ్లి ఆపడంబీసీ బిడ్డలకు ద్రోహం చేయడమేఅన్నారు ఈకార్యక్రమంలోమనఆలోచనబిసిసాధన సమితినాయకుడు అశ్వాలబాలరాజ్ రైతు సంఘం నాయకుడు చిందం శ్రీశైలం రైతుతెలుగుదేశంపార్టీఎస్సీసెల్,నాయకుడు వంగలకృష్ణ మొగిలిమహేష్ బీసీజేఏసీనాయకుడు పసులకృష్ణయ్యమల్లలింగం మొగిలిశ్రీశైలంయాదవసంఘంనాయకులుపొట్టియాదయ్యగజ్జిఐలయ్య సత్తయ్యబిఆర్ఎస్ నాయకులుమంకువినోద్, నాయకులుఏర్పుల మల్లేషగడ్డంరాజేష్ చంద్ర య్య గౌడ్ పూసల సంఘం లింగం కుర్ర రాజు నాయక్ గ్యార పాండు తదితరులు పాల్గొన్నారు

## వైద్య వాలంటీర్లకు అల్పహారం, భోజనం అందచేయండి..

### హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ను కోరిన శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది..



శేరిలింగంపల్లి నేటిశుభోదయ ప్రతినిధి: పల్స్ పోలియే కార్యక్రమంలో భాగంగా అదివారం శేరిలింగంపల్లి మండల పరిదిలోని 136 పల్స్ పోలియే బూత్లలో పనిచేసే సిబ్బందికి అల్పా హారం, మాధ్యాహ్నం భోజనం అందచేయాలని శేరిలింగంపల్లి వైద్య సిబ్బంది హెూఫ్ పౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ను కోరారు. ఈ మేరకు వైద్యాధికారి ఉమాదీపక్ హెూప్ ఫౌండేషన్ కి విన్నవిస్తూ తయారు చేసిన వినతి పత్రంను వైద్య సిబ్బంది జె పాండు హెూఫ్ ఫౌండేషన్ కార్యాలయంలో కొండ విజయ్ కుమార్ కు అందచేశారు. శేరిలింగంపల్లి మండల పరిదిలోని మొత్తం 136 పల్స్ కేంద్రాలతో పాటు బస్టాప్లతో పాటు రైల్వే స్టేషన్ లలో సైతం పల్స్ పోలియో అందించే సిబ్బంది సూమారు 700 పైగా ఉంటారని, సిబ్బందికి ఉదయం టిఫిన్లతో పాటు భోజనాలు అందచేయాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో అశావార్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన గోల్డ్ మ్యాన్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ కు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా ఆర్.సి.యం చర్చి వార్షికోత్సవం



ఏన్కూర్ , నేటి శుభోదయం: ఏన్కూర్ మండలం రేపల్లె వాడ ఆర్.సి.యం చర్చి వార్షికోత్సవం కార్యక్రమం పాస్టర్ జయరాజు



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మేరీ మాత గ్రోటో వద్ద ప్రార్థనలు చేశారు. క్రైస్తవ గురువులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి అన్నదానం కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు పాస్టర్స్ జయరాజు, సతీష్, సుందర్, సుపిరియర్, సిస్టర్ రత్న, గ్రామ స్తులు, మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జి ఎస్ టి తగ్గింపు సామాన్యులకు ఊరట




పులిచెర్ల, అక్టోబర్ 10,(నేటి శుభోదయ) : జి ఎస్ టి తగ్గింపు. అన్ని వర్గాల వారికి ఎంతో ఊరట ఇచ్చిందని జి ఎస్ టి. నోడల్ అధికారి సాబ్ జాన్,ఇంచార్జి ఎంపీడీవో. మునిరాజు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో జి ఎస్ టి తగ్గింపుపై ప్రజలకు దుకాణా దారులకు, వ్యాపారస్తులకు, అవగాహన కల్పించారు. ధరలు తగ్గించకపోతే అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రోహిత్, వీఆర్వో మౌనిక,సచివాలయ సిబ్బంది. ప్రజలు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

### మండల విద్యాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 10: యాచారం మండల పరిధిలోని కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ పాండురంగారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారు. వారి కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత పెంపొందించడానికి కృషి చేయాలి, ఈ అవార్డు వారిలో మరింత బాధ్యతను పెంచి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి అని ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో యాచారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరసింహ సార్, మేడిపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉదయశ్రీ మేడం, చింతపట్ల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభా దేవి, మండలంలోని గెజిటెడ్ హెడ్మాస్టర్లు అదేవిధంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలేష్ గౌడ్ , యాదగిరి,టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య గారు, ధనరాజ్ , ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ , లింగయ్య , తాపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీజేందర్ రెడ్డి , మల్లేష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాలు మరియు గుర్తింపు చిహ్నాలు అందజేశారు.లి

## పాఠశాల అభివృద్ధిలో దాతల సేవలు ప్రశంసనీయం



పులిచెర్ల, అక్టోబర్ 10,(నేటి శుభోదయ) : పాఠశాల అభివృద్ధిలో దాతల సేవలు ప్రశంసనీయమని




ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట ఆదర్శ పాఠశాలకు రూ15000 విలువచేసే బీరువా ఫర్నిచర్ ను దాతలు అందజేశారు, అలాగే ఉద్యోగరీత్యా విదేశాలలో ఉన్న శివశంకర్ రూ. 10000. పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు చంద్ర రూ.5000 పాఠశాల అభివృద్ధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మోహన్, ఎల్లంకి వారి పల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం హరి శంకర్, ఉపాధ్యాయులు చక్రధర్ బాబు, మహమ్మద్ సుల్తాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత చీఫ్ జస్టిస్‌పై దాడి తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

**అక్టోబర్ 13: చలో కలెక్టరేట్ - నల్లజెండా నిరసన, అక్టోబర్ 17: మండలాల వారీగా ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి, అక్టోబర్ 22: చలో హైదరాబాద్ - భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు**






**వివరించారు**

( నేటి శుభోదయ ప్రతినిధి శంషాబాద్ అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయవ్యవస్థ,రాజ్యాంగ స్పూర్తి,ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్టేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ తీవ్రంగా ఖండించారు.శంషాబాద్‌లోని సిద్ధంకి డా.బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల రంగారెడ్డి జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ:-సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి మీద లాయర్ రాకేష్ కిషోర్ చేసిన దాడి దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటానికి సుప్రీంకోర్టు ఈ ఘటనను సుమోటోగా తీసుకొని, దాడికి పాల్పడిన అడ్వకేట్‌ను తక్షణమే అరెస్ట్ చేసి, దాడి వెనుకున్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఒక దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నది ఓర్వలేని ఆధిపత్య శక్తులు ఈ దాడికి పాల్పడ్డాయి.ఇది కేవలం వ్యక్తిపై కాకుండా దళిత ఆత్మగౌరవంపై దాడి అని మండిపడ్డారు.దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై శాఖపరమైన చర్యలకే పరిమితం కాకుండా అతని బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని రద్దు చేసి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన కోరారు.చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడికి నిరసనగా,గౌర

## రెనాల్ట్ రెనాల్ట్ నిస్సాన్ కు 65 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రముఖ అంతర్జాతీయ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ కు తమ కళాశాలకు చెందిన 65 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు.




ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఆశించారు. రెనాల్ట్ నిస్సాన్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించ తగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. ప్రొడక్షన్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 136 మంది ఈ.సి.ఈ., ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా 112 మంది రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 65 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆధాయంగా 3.0 లక్షలు అందుకుంటారని తెలిపారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్, ఏ.ఐ. ఆధారిత ఎలక్ట్రికల్ రంగాలు ఆధునిక టెక్నాలజీని శాసిస్తున్నాయని, గడచిన దశాబ్దంలో జరిగిన మార్పులలో ఎలక్ట్రికల్ మరియు వాహన రంగాలు ప్రముఖంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. వాహనాల తయారి, స్పేర్స్, బ్యాటరీలు అందించే రినాల్డ్ నిస్సాన్ వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని, ఎంపికైన విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆశించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టాలెంట్ ప్రో హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్స్ యమ్. ప్రకాష్ మణి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లిలో మున్సిపల్ విభాగాల పనితీరుపై సమీక్ష

### బీ.వెంకట్రామ్, కమిషనర్, జల్ పల్లి మున్సిపాలిటీ




(నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం తేదీ 10.10.2025, శుక్రవారం నాడు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ విభాగాల పనితీరుపై సమీక్షా సమావేశం జరిగింది.సమావేశంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, సానిటేషన్, అకౌంట్స్,పర్యావరణం,ఎం.ఈ.ఎం.పి. ఎం.ఏ మరియు టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరు పరిశీలించబడింది.ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని,నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు.పన్నుల వసూళ్లు, రహదారుల మరమ్మతులు,శుభ్రత కార్యక్రమాలు, ఖర్చుల స్పష్టత,మొక్కల సంరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశానికి కమిషనర్ బీ.వెంకట్రామ్,డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్,రెవెన్యూ ఆఫీసర్ జ్యోతి,మేనేజర్లు ఎస్.ఎం.అర్షద్ అహ్మద్,వినయ్ కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా,అకౌంటెంట్లు అబ్దుల్ హకీమ్,మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్,వార్డు అధికారులు మరియు సిబ్బంది హాజరయ్యారు

## మత విద్వేషంలో భాగమే సిజేఐ గవాయ్‌పై దాడి

### జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు




( నేటిశుభోదయ ప్రతినిది మహేశ్వరం అక్టోబర్ 10:): దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి.జె.ఐ. గవాయ్ పై అక్టోబర్ 6,2025న రాకేష్ కిశోర్ అనే వ్యక్తి చేసిన అవమానకరమైన దాడిని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు.ముస్లిం కమిటీ అధ్యక్షులు ఎం.డి.పాషామియా అన్నారు,మత విద్వేషంలో జరిగిన ఈ దుర్మార్గమైన,అప్రజాస్వామిక చర్యలను ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలి.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అవసరం.అక్టోబర్ 9న మేడ్చల్, కాప్ర, జవహర్ నగర్ పరిధిలోని చెన్నాపూర్-దేవేందర్ నగర్‌లో రాకేష్ కిశోర్ తన బూటును తీసి సిజేఐ గవాయ్ పై విసరిన ఘటనకు ముస్లిం కమిటీ సభ్యుడు మహ్మద్ శోహెల్ అధ్యక్షతన ఖండన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టూనేత షేక్ షావలి,దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య మహ్మద్ రషీద్ పాల్గొన్నారు.వారు ఈ దాడిని దేశ అత్యున్నత రాజ్యాంగ,ప్రజాస్వామ్య విలువలపై జరిగిన ఘటనగా పేర్కొన్నారు.కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి మూర్ఖుల పై కఠిన శిక్ష విధించాలని బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి టి.కాలేషా, సైయద్ ముబషీర్, ఏండి గౌస్, సలాఉద్దీన్, మోహిద్, జమాల్, అబ్జల్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేత..

### నియామక పత్రాలు అందించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మసీద్ బండ ,కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీ



నియమిస్తూ డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమల ఆధ్వర్యంలో నియామక పత్రం లను అందజేస్తూ బాధ్యతలు పొందిన ప్రతి ఒక్కరూ విధిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ మీకు సంబంధించిన ప్రతి బూతులో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలను , ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తూ వారిని భారతీయ జనతా పార్టీ వైపు చూసే విధంగా ఆకర్షించాలని తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుపుతూ. రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో శేరిలింగంపల్లి డివిజన్ కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రవికుమార్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి , నాగమణి , వరలక్ష్మి , డివిజన్ జిఎస్ సత్యవాణి, బి జె వై ఎం ప్రెసిడెంట్ మహేష్, డివిజన్ ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్, జి. ఎస్ అరవింద్ తదితరులని నియమించారు

## దెబ్బడగుడా గ్రామానికి స్మశానవాటిక కోసం హైకోర్టులో రిట్ పిటిషన్-రావిచెట్టి శ్రీనివాస్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం దెబ్బడగుడా గ్రామానికి స్మశానవాటిక కేటాయించాలని గ్రామవాసి రావిచెట్టి శ్రీనివాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.గ్రామంలో అంత్యక్రియల కోసం ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రజా ప్రయోజనార్థం స్మశానవాటిక తక్షణమే కేటాయించమని కోర్టును అభ్యర్థించారు

## ఘనంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్



మంథని, అక్టోబర్-10, నేటిశుభోదయ : మంథని మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ గారి పుట్టినరోజు సందర్భంగా మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని క్యాంప్ కార్యాలయంలో వారితో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారి శంకర్, టౌన్ ప్రెసిడెంట్ పెంటరి రాజు,దాది క్రాంతి కుమార్, ఎన్ ఎస్ యు ఐ మండల్ ప్రెసిడెంట్ జంజర్ల శైలెందర్,అయితా సాధన్ (దుబ్బపల్లి) ,బూడిద రంజిత్,పెయ్యాలా అభిరామ్,రాదారపు నితీష్,బూడిద రమేష్,జంజర్ల రాకేష్,పోరండ్ల రంజిత్, పెరుగు సతీష్,సాదుల సతీష్,సాధుల రాజేందర్,అట్టెం వినయ్,కావేటి సందీప్,ఆర్ల విఖిల్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్ధం సదానందం, మాజీ సర్పంచులు చంద్రు రాయమలు,కొఠారి బాపు,కర్ణకృష్ణ, బిముని స్వామి, దొరగార్ల శ్రీనివాస్ నాయకులు జనగామ సడవలి పొనగంటి రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ వైఫల్యం



### కోర్టు తీర్పు తర్వాత అయినా బీసీ ప్రయోజనాల కొరకు చర్యలు తీసుకోవాలి : మాజీ ఎంపీ నామ

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో.9పై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయమై నామ స్పందిస్తూ బీసీల హక్కులు, అవకాశాలను రక్షించాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొనిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి పదహారు మంది ఎంపీలు వుండి కూడా బీసీ రేజర్వేషన్ల విషయమై ఏనాడు కూడా పార్లమెంట్ ను స్థంబింపజేయలేదని, కనీసం వారి హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రెండు పార్టీలు కూడా బీసీ లను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల ద్వంద వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పార్లమెంటులో చట్టం ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కేసీఆర్ సూచనలు మేరకు బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సక్రమంగా సిద్ధం చేయకపోవడం, చట్టపరమైన ప్రక్రియలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు బీసీ వర్గాల అభ్యున్నతి పేరుతో గొప్ప హామీలు ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాలను మరిచిపోయిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గంలో ముందుకు సాగకపోవడం వల్ల బీసీ వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటోందని మాజీ ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులు, ప్రయోజనాలను కాపాడే దిశగా సక్రమమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గౌరవం, హక్కులు రెండూ సమానంగా లభించాయి. కానీ కాంగ్రెస్ పాలనలో మళ్లీ నిర్లక్ష్యం తాలూకు చీకట్లు కమ్ముకుంటున్నాయన్నారు. బీసీల హక్కులు, గౌరవం రక్షించడంలో బిఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు సుమన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 10 (నేటి శుభోదయ): శుక్రవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డిని,ఐడిఓసి హెలిప్యాడ్ నందు,టీఎన్జీవోస్ పక్షాన... మర్యాదపూర్వకంగా కలిసి,పట్టుదీక్ష వస్త్రంతో సన్మానించి,పూల బొకే అందజేసి,సాదరంగా ఆహ్వానించి,అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,రెవెన్యూ ఫోరం జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి,రెవెన్యూ ఫోరం జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాస్ రావు,టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్,జాకీర్ హుస్సేన్,ఇందిర,శ్రీవేణి,విజయలక్ష్మి,సునీల్,స్వామి,మారుతి,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి,సలహాదారులు వనమాల సుధాకర్ తదితరులు సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

## జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు






ఏన్కూరు, నేటి శుభోదయం:: ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ మీటికోటి సింహాచలం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... ప్రభుత్వం అందించి ఫ్రీ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని, మంచిగా చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు . ఈనాడు విలువలతో కూడిన విద్య అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని గొప్ప వాళ్ళ గా నిరూపించుకోవాలని విద్యార్థులకు వివరించారు. కాలం మనతో నడవదు కాలంతో పాటే మనం పరిగెత్తాలని తెలిపారు. సీనియర్, జూనియర్ అనే భేదాలు లేకుండా అందరూ సోదర భావం తో ఒకటిగా కలిసి ఉండాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్ , బాబు లాల్, రామారావు, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, లక్ష్మీనరసింహ ,రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్, కవిత ,బోధనేతర సిబ్బంది లావణ్య ,సుహాసిని, స్వరూప , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలంలో జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

### యాచారం మండల అధికారి ఏవో రవి నాథ్ ఆధ్వర్యంలో.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 10: శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల పర్యటన గుంగల్, చౌదరి పల్లె, మొగుళ్ళ వంపు, అయ్యవారిగూడెం,తక్కళపల్లి తండా గ్రామంల లో వివిధ పంటల లో క్షేత్ర పరిశీలన ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ చేయడము జరిగింది. అందులో భాగంగా, వరి, ప్రత్తి, కూరగాయల పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను, సస్యరక్షణ చర్యలు, యూరియా వాడకం గురించి, ఆ పంటల సాగులో తగు సూచనలు, తెలపడం జరిగింది. ఈ రోజు యాచారం మండలం, గుంగల్ లో సిహెచ్.దుర్గయ్య, మొగుళ్ళవంపు లో నాని రాఘవ రెడ్డి, అయ్యవారిగూడెం లో ఎస్ వెంకటేష్, బీరప్ప,తక్కళపల్లి తండా లో ఆ. వెంకటేష్ , బుచ్చిరెడ్డి వరి కే ఎన్ ఎం1638 ఫౌండేషన్ విత్తన పంటల పొలాలను మరియు ప్రత్తి, కంది, కూరగాయలు పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అలాగే పొట్ట దశలో ఉన్న వరి పొలం లో యూరియా అసలు వాడకూడదు, తాలు గింజలు ఏర్పడే అవకాశము ఎక్కువగా ఉంటుందని తెలిపారు. యూరియా కూడా అధిక మోతాదు లో వాడకూడదు. ఇందులో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా. నర్సయ్య,డా. రామకృష్ణ బాబు, డా కిరణ్,డా శ్రీనివాస్, డా ఆంజనేయులు, డా. కృష్ణవేణి, మండల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు అని తెలిపారు.



# కొత్తపల్లి-విజయపురి సౌత్ రోడ్డుకు రూ. 5 కోట్లు కేటాయింపు
# హర్షనీయం జనసేననేత న్యాయవాది బత్తుల బాబురావు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 10 నేటి శుభోదయ: మాచర్ల నియోజకవర్గంలోని కొత్తపల్లి - విజయపురి సౌత్ రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ. 5 కోట్లు నిధులు కేటాయించడం పై జనసేన నాయకులు, న్యాయవాది బత్తుల బాబురావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అద్వానంగా మారిన రోడ్ల దుస్థితిని గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలను తీరుస్తోందని కొనియాడారు.

### గత పోరాటాన్ని గుర్తు చేస్తూ..

గత ఎన్నికల ముందు, ఈ రోడ్డు దుస్థితి పై జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన తెలిపిన విషయం సుపరిచితమే. రోడ్డుపై గుంతల్లో నిల్వ ఉన్న నీటిలో వరి నాట్లు వేసి అప్పటి రోడ్ల అద్వానపరిస్థితిని ప్రజలకు తెలియజేశారు. ఆ సందర్భంగా, ప్రస్తుత ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాడైపోయిన రోడ్లన్నిటినీ బాగు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు.

### ఉపముఖ్యమంత్రి చొరవతో..

మహాత్మా గాంధీ కలగన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేస్తూ, పల్లెటూర్లు బాగుంటే దేశం బాగున్నట్లే అన్న గాంధీజీ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నిజం చేస్తోందని ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రజల అవసరాలను, ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని, ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా మారిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలో కారంపూడి - మాచర్ల రోడ్డుతో పాటు కొత్తపల్లి - విజయపురి సౌత్ రోడ్డు సర్వనాశనం అయ్యాయని, కనీసం గుంతల్లో గంపెడు మట్టి కూడా వేయని గత ప్రభుత్వ వైఖరిని ఎద్దేవా చేశారు.

### యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

పరిపాలన అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తోందని, గత చేతగాని ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో గ్రామాలకు వెళ్లే రోడ్లను ఒక్కొక్కటిగా సరిచేస్తోంది. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికే కారంపూడి - మాచర్ల రోడ్డును సరిచేయగా, ఇప్పుడు కొత్తపల్లి - విజయపురి సౌత్ రోడ్డును సరిచేసే పనిలో భాగంగా రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడం సంతోషదాయకమని తెలిపారు. ఈ నిధుల కేటాయింపుతో కొత్తపల్లి నుండి విజయపురి సౌత్ మధ్య గ్రామాల ప్రజల ప్రాథమిక అవసరం తీరినట్టేనని, ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా జనసేనాని, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాచర్ల పట్టణ జనసేన నాయకులు, న్యాయవాది బత్తుల బాబురావు పేర్కొన్నారు

## దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించండి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి.



రాజేంద్ర నగర్,అక్టోబర్10(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి విలేజ్ హనుమాన్ దేవాలయం ప్రాంతంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను అదే విధంగా దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీ లో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ముందుగా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ మరమ్మతు పనులు చేసిన అనంతరం నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులకు బస్తి వాసులకు తెలియజేయడం జరిగింది. అనంతరం మరి కింది రోజులలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులు కూడా ప్రారంభం అవుతాయని బస్తి వాసులకు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.మైలర్ దేవ్ పల్లి డివిజన్ అన్ని రంగాల్లో గ్రేటర్ హైదరాబాద్ లోని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,అధికారులు డిఇ దివ్య జ్యోతి,ఏఈ నరసింహ మూర్తి,భాను,లోక్ నాథ్,రావుల భాస్కర్,దేవులపల్లి స్వామి,నోముల పవన్ యాదవ్,బుచ్చి రెడ్డి,ఎల్వి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శివ,రాజు,నిఖిల్,వర్క్ ఇన్స్పెక్టర్ హరీష్,భాను ప్రసాద్,శేఖర్,విజయ్,సంగీత,శానిటేషన్ సిబ్బంది,దేవాలయ కమిటీ సభ్యులు,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయన్ని గ్రామ ప్రజలు అన్నారు. మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ నీల లావణ్య పాండు సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సీసీ కెమోరాలు అందుబాటులోని వస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు నియంత్రణ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి, కానిస్టేబుల్ అశోక రెడ్డి, గ్రామస్తులు చాకలి మల్లేష్, మహేష్ ,శ్రీకాంత్, రవీందర్ రెడ్డి ,సాయిలు,యాదయ్య ,నరసింహ కృష్ణయ్య, నరసింహ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## టీజీవో రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన కొండపల్లి శేషు ప్రసాద్




మెదక్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కార్యవర్గ సమావేశం మెదక్ జిల్లా ఏడుపాయల లో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మాజీ జిల్లా కోశాధికారి కొండపల్లి శేషు ప్రసాద్ ని టీజీవో కేంద్ర సంఘ కార్యవర్గలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైనట్లు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శేషు ప్రసాద్ కి టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సంఘంలో ఖమ్మం జిల్లాకి ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యవర్గ సమావేశానికి ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హాజరైనారు. రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన శేషు ప్రసాద్ కి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు కి, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ కి కొండపల్లి శేషు ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.



## అవగాహన లేని సీఎం? రిజర్వేషన్లపై హైకోర్టు స్టే-రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెల్ల నరేందర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెల్ల నరేందర్ రెడ్డి తెలిపినట్లు,రిజర్వేషన్లలో 50 శాతం కంటే ఎక్కువ కాకుండా ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ,సీఎం రేవంత్ రెడ్డి దీనిపై అవగాహన లేకుండా చెప్పడం వల్ల న్యాయస్థానాలు కర్రు కాల్చి వాత పెట్టడం జరుగుతోందని అన్నారు.అంతేకాక, గ్రామాల్లో పరిపాలన కుంటుబట్టి పోయినందున, ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా ఉందని నరేందర్ రెడ్డి తెలిపారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



గుడివాడ, అక్టోబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి.100 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు.హోమ పూజల్లో దేవస్థానం యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో కాంగ్రెస్ సానుభూతి పరురాలు మృతి

### అంత్యక్రియలలో పాల్గొన్న మట్టా దయానంద్ నివాళులర్పించిన పలువురు రాజకీయ ప్రముఖులు



తల్లాడ, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలూరి వెంకట కోటారెడ్డి ముఖ్య అనుచరుల కుటుంబానికి చెందిన గుర్రాల సామ్రాజ్యం (73) గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి అంత్యక్రియలో పాల్గొన్నారు.మృతురాలికి ముగ్గురు కుమారులు.అనంతరం దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు కూడా నమ్మిన పార్టీని విడవకుండా, పార్టీ పునర్ వైభవానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమని,గుర్రాల సామ్రాజ్యం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటనీ,కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పుడు మర్చిపోలేము అని వారి కుటుంబానికి పార్టీ తరపున,నా తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని వారి పిల్లలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



## దేశంలో బీసీ ప్రధాని మోడీ బీసీలపై కుట్ర ఎందుకు ?

### గోరింకల నరసింహ జిల్లా కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ.

### బిజెపి 42% రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి అక్టోబర్ 10: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోనిది రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్రపతికి మరియు గవర్నర్ కి ఆమోదం కొరకు పంపారు.6 నెలలు అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత కులాల వారి మీద ఉన్న ప్రేమ బీసీల పట్ల లేదనేది అర్థమవుతుందని. బిసి ప్రధానినని చెబుతున్న మోడీ బీసీలకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. న్యాయంగా ఇవ్వాల్సిన 42% రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అన్నారు.



# భాజపా ఆధ్వర్యంలో నిరసన

## స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో కాలయాపన

### భాజాపా మండలాధ్యక్షులు మారం శ్రీనివాసరెడ్డి



ముత్తారం:నేటి శుభోదయ-10: భాజాపా రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశానుసారం శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలో మండల బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భా.జ.పా మండల శాఖ అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిరుదు గట్టయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో బి.జె.పి మండలాధ్యక్షులు మారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గందరగోళం చేసిందన్నారు.42 శాతం బీసి రిజర్వేషన్ గురించి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేసినప్పుడే రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు.50 యేండ్లు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిందని, వారికి జీవోల అమలుపై అవగాహన ఉండదా అని ప్రశ్నించారు. మోసం చేస్తేనే ప్రజలు నమ్ముతారని మరో సారి ప్రజలను మోసంచేయడానికి 42 శాతం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారని ఎద్దేవా చేశారు.బీసి రిజర్వేషన్ల అంశం సరైందని, కానీ శాసనసభ తీర్మాణం చేస్తేనే సరిపోదని, పార్లమెంట్లో కూడా బిల్లు ఆమోదిస్తేనే జీవో అమలు అవుతుందని తెలుసుకోలేని ప్రభుత్వం అని అన్నారు. 42 శాతం బీసి రిజర్వేషన్ శాసనసభ పరిధిలో ఉండదని, దానికి రాజ్యాంగ సవరణ చేయాలని, పార్లమెంట్లో నే బీసి రిజర్వేషన్ సాధ్యం అవుతుందని న్యాయ నిపుణులు ముందే చెప్పినప్పటికి జీవోను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు.గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇలాగే రిజర్వేషన్లను ఎన్నికలు నిర్వహించారని ఎన్నికల అనంతరం హైకోర్టు వాటిని రద్దు చేసిందని గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవోను అమలు చేస్తుందని ఆ విధంగా సాధ్యమవుతుందా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు రమేష్, గుజ్జా గోపాల్ రావు, నాయకులు బియ్యాని శ్రీనివాస్, కంచెం రమేష్, పరికిపండ్ల మొగిలి, లక్కం పెద్దరాజగట్టు, జంగ మల్లయ్య, రత్నం సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీర్పేట్ బాలాపూర్ చౌరస్తా వద్ద ఓటు చోరీ వ్యతిరేక సంతకాల సేకరణ



( నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 10:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో టియుఎఫ్ ఐడిసి చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.మాజీ జెడ్పి చైర్ పర్సన్ డా.తీగల అనితారెడ్డి మాట్లాడుతూ:-ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోందని విమర్శించారు.రాహుల్ గాంధీకి చెందిన ఓటు చోరీ కేసులో అన్ని ఆధారాలు చూపించినప్పటికీ ఈసీ నుండి ఎలాంటి స్పందనలేదని తెలిపారు.కార్యక్రమంలో గాయత్రి నగర్ మాజీ కార్పొరేటర్ కవితబాల్ రెడ్డి,మీర్పేట్ మహిళ అధ్యక్షురాలు సుగుణ రెడ్డి,పద్మశ్రీ,అరుణ పద్మా రెడ్డి,సురేందర్,సంతోష్ కుమార్,పల్లె పాండు,రాజేందర్,సుధాకర్,వీరన్న,సురేష్,యాదిరెడ్డి,పైల శేఖర్ రెడ్డి,పరుశురాం,సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి,సుభాష్ రెడ్డి మరియు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## బ్లాక్ బెర్రీ పొగాకు సాగు పూర్తి నిషేదం: పోట్ల నరసింహారావు




మాచర్ల ఆర్సి ఇన్చార్జి అక్టోబర్ 10:(నేటి శుభోదయ): కారంపూడి మండలంలోని రైతులు బ్లాక్ బెర్రీ పొకాగు సాగు చేయవద్దని, ప్రభుత్వం వారు బ్లాక్ బెర్రీ పొగాకు సాగును పూర్తిగా నిషేధించారని మండల వ్యవసాయ శాఖ అధికారి పోట్ల నరసింహారావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 నుండి రాష్ట్రంలో బ్లాక్ బెర్రీ పొగాను నూరు శాతం నిషేధం చేయటానికి జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. బ్లాక్ బెర్రీ పొగాకు నారును, నర్సరీలను నిషేదించటమైనదన్నారు. వైట్ బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పని సరిగా ఆయా సంస్థల నుండి అగ్రిమెంట్ బాండ్ ను పొందాల్సి ఉంటుందన్నారు. రబి సీజన్లో ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, పెసర్, మినుము లేదా చిరు ధాన్యాలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేష్ నాయక్, మండల అధికారులు, గ్రామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకవర్గంలో పది క్రికెట్ బాక్సులు ఏర్పాటు

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, అక్టోబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): రాష్ట్రంలోనే తొలిసారిగా గన్నవరం పంచాయతీ నిధులతో యువతకు క్రీడా సౌకర్యాలు కల్పించడంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో 10 క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారి గన్నవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రూ.13.5 లక్షల ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ బాక్సును శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రికెట్ ఆడిన యార్లగడ్డ యువతను ఉత్సాహపరిచారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ స్థలాలను కాపాడటం తో పాటు గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు రాబోయే మూడు నెలల కాలంలో 10 గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేస్తామని, మరి కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాల్లో వాలీబాల్, షటిల్, కబడ్డీ కోర్టులను ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గన్నవరం ఏర్పాటు చేసిన ఈ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో అమలుపరిచే అవకాశం ఉందన్నారు. నామమాత్రపు ఫీజు తో ఈ క్రికెట్ బాక్సుల్లో క్రికెట్ ఆడుకునేందుకు వీలుంటుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, గన్నవరం, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, మేడేపల్లి రామ, బోడపాటి రవి, జాస్తి శ్రీధర్, కొండేటి వెంకటేశ్వరరావు, మద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



మంథని, అక్టోబర్-10, నేటిశుభోదయ : నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మంథని నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవ సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాయమల్లు, మంథని సీనియర్ నాయకులు మంథని వేణుగోపాల్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మంథని నియోజకవర్గంలో మనందరి నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో బీసీ సంఘాలకు సంబంధించిన సుమారుగా 10,15 ప్రతి ఒక్క సంఘానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఆలోచన విధానంతోనే ప్రతి ఒక్క కులానికి, ప్రతి ఒక్క సంఘానికి వాళ్ళు ఏదైనా కార్యక్రమం చేయాలనే ఉద్దేశం ఉంటే, వాళ్ల యొక్క సంఘానికి సంబంధించిన ఫంక్షన్ హాల్ లోనే గౌరవంగా జరుపుకోవాలని, ఏ కార్యక్రమమైనా చాలా పెద్ద ఎత్తున జరుపుకోవాలనే ఆలోచన విధానంతోనే మన నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రతి ఒక్క సంఘానికి భవనం కోసం సాంక్షన్ చేయించడం జరుగుతుంది, అందులో భాగంగానే నాయి బ్రాహ్మణ సేవా సంఘం కు 20 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగింది అని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం నిర్మించుకొని మరియు కమ్యూనిటీ హాల్ గా, అన్ని రకాలుగా మా నాయి బ్రాహ్మణ సేవ సంఘం కు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎక్కడ ఏ అభివృద్ధి విషయంలోనైనా కూడా ముందుండి మా నాయకుడు శ్రీధర్ బాబు చేస్తున్నారని అన్నారు. అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి దక్కుతుందన్నారు. నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనానికి నిధులు కేటాయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కు, దుద్దిళ్ళ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటామని, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయి బ్రాహ్మణ సేవ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్, విష్ణుభక్తుల రఘు, మంథని రమేష్, మంథని సతీష్, విష్ణు భక్తుల భాను, మంథని లక్ష్మణ్, మంథని సాగర్, మంథని శ్రీనివాస్, మంథని కిషన్, మంథని సదాశివ్, మంథని సది, సమ్మెట చంద్రశేఖర్, మంథని సాయికుమార్, మంథని సూరి, మంథని ప్రదీప్, అద్దూరి సాయి కిరణ్, అద్దూరి చరణ్, మంథని వంశీ, వొల్లాది లక్ష్మణ్, విష్ణు భక్తుల శరత్, సిలువేరు సతీష్, గోటికార్ కిషన్, ఊదరి శంకర్, రవితేజ గౌడ్, ఆరెల్లి కిరణ్ గౌడ్, అజీం ఖాన్, దోరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తగా ఆచార్య కే.అపర్ణ నియామకం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 10 (నేటి శుభోదయ): తెలంగాణ వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్తగా ప్రొఫెసర్ కే.అపర్ణ ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరి రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు.ప్రొఫెసర్ కే.అపర్ణ విశ్వవిద్యాలయంలో అనేక అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ పదవులను సమర్థవంతంగా, నిజాయితీగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందినారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కే.అపర్ణ మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తానన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని ఎన్ఎస్ఎస్ యూనిట్లను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలపడానికి కృషి చేస్తానన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయంలో అన్ని యూనిట్ల సిబ్బందిని అధికారులను సమన్వయ పరుచుకుంటూ అంకితభావంతో పని చేస్తానని హామీ ఇచ్చారు.తన మీద నమ్మకంతో నియామకపు ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావుకు,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

# యార్లగడ్డ వెంకట్రావ్ నేతృత్వంలో గన్నవరం నియోజక అభివృద్ధి

### మాజీ హెూమ్ మంత్రి వసంత నాగేశ్వరరావు



గన్నవరం, అక్టోబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మాజీ హెూం మంత్రి, అప్కాబ్ మాజీ చైర్మన్ వసంత నాగేశ్వరావు హర్షం వ్యక్తం చేశారు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయన యార్లగడ్డను కలిసి పలు అంశాలపై చర్చించారు గన్నవరంలో రహదారుల అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలు చేయటంలో యార్లగడ్డ చేపట్టిన ప్రత్యేక చొరపై వసంత నాగేశ్వరావు అభినందించారు. యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం దశ, దిశ మారుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవడం తోపాటు అవినీతి రహిత పాలనందిస్తున్న యార్లగడ్డ ను ప్రత్యేకంగా అభినందించారు. యార్లగడ్డ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ..



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 10 నేటి శుభోదయ: మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణం వై.యస్.ఆర్.సి.పి కార్యాలయం నందు వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజ్ లను పీపీపీ కి ఇవ్వడం రద్దు చేయాలని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

# నందిగామ హనుమంతుపాలెంలో ఆయుష్ హాస్పిటల్ నిర్మాణానికి స్థల పరిశీలన



### నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, అక్టోబర్ 10 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : నందిగామ పట్టణంలోని హనుమంతుపాలెం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆయుష్ హాస్పిటల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. టిడ్కో ఇళ్ల స్థలాల ప్రాంతాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించిన ఆమె, భవిష్యత్ ఆరోగ్య సేవల అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జి ప్లస్ త్రీ మోడల్ ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ, గత వైసీపీ పాలనలో ఈ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యం పాలై నిర్మానుష్యంగా మారిందని విమర్శించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, ఈ ప్రాంతానికి పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా ఆయుష్ హాస్పిటల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు ఈ పరిశీలన చేపట్టినట్లు ఆమె తెలిపారు. అధికారులతో కలిసి స్థల పరిస్థితులను సమీక్షించిన ఎమ్మెల్యే గారు, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆర్డిఓ,మున్సిపల్ కమిషనర్,అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు వ్యవస్థను బలోపేతం చేయాలి

### రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:అక్టోబర్ 10 (నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ సమాచార హక్కు సహాయ అధికారి డాక్టర్ నీలిమ అధ్యక్షతన సమాచార హక్కు- 2005 పై అవగాహన సదస్సు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం.యాదగిరి మాట్లాడుతూ సమాచార హక్కు వ్యవస్థను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో పాలకులు ప్రవేశపెట్టినారన్నారు.ప్రజలందరి సహకారము,భాగస్వామ్యంతోనే వ్యవస్థలు ప్రగతి పూర్వకంగా ముందుకు పోతాయి అన్నారు.ఏ సమాచారమైతే పౌర సమాజానికి ఉపయోగపడుతుందో ఆ సమాచారాన్ని పారదర్శకంగా పౌరులకు అందించాలన్నారు.దేశ సమగ్రతకు భంగం కలిగించే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయలా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ప్రసన్న రాణి కీలకోపన్యాసం చేస్తూ సమాచారం అడగడం పౌరుల ప్రధాన హక్కుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని,ఫైనాన్షియల్ సమాచారాన్ని,దేశభద్రతకు సంబంధించిన సమాచారాన్ని,రాజకీయ పార్టీలకు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్ సమాచారం పౌర సమాజానికి ఇవ్వరాదని చట్టంలో పొందుపరిచినారన్నారు.ప్రమాదకర సమాచారం బయటకు వస్తే వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్నప్పుడు సమాచారాన్ని బహిర్గతం చేయరాదన్నారు.పౌరులు కోరినప్పుడు సంస్థలు కనీస వ్యయానికి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల,కంట్రోలర్ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ రెడ్డి,యుజిసి సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్.ఆంజనేయులు,సమాచార కేంద్రం జూనియర్ అసిస్టెంట్ హరీష్,టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందితోపాటు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



నేటి శుభోదయ దినపత్రిక పాలకుర్తి. అక్టోబర్ 10.: సత్తుపల్లి నియోజకవర్గం బిజెపిపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు బీసీల ఆత్మగౌరంతో ఆటలాడుతుందని బీసీలను మెడల్పు వచ్చిందని బీసీలను చులకన చేసిందని విమర్శించారు బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఆయన మంత్రిమండలంలో 42% బీసీలకు మంత్రి పదవులు ఇవ్వాలని అంతేకాక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం లో నియామకం అవుతున్న నామినేట్ పదవుల్లో బీసీలకు పార్టీ 42% ఇవ్వాలని ఉద్యోగ విద్యారంగంలో కూడా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు కేవలం జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని ఈ 42% డ్రామా రేవంత్ రెడ్డి సర్కారు ఎంతో విలువైన ప్రభుత్వం అధికారులు సమయాన్ని కోర్టుల సమయాన్ని వృధా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు రేవంత్ సర్కార్ కొలువుదీరిన దగ్గర నుంచి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలు యొక్క దృష్టిని వేరే విషయాల మీద మచ్చలడం కోసం నాన్న రకాల డైవర్స్ పాలిటిక్స్ పాల్పడుతుంది విమర్శించారు స్థానిక సంస్థల్లో ఓడిపోతామేమో భయం రేవంత్ రెడ్డి వెంటాడుతున్నారు ఆ భయంతోనే స్థానిక సంస్థ ఎన్నికల ను ఆలస్యం చేయాలని సూచిస్తున్నారు కానీ దీనివల్ల గ్రామాలు రావలసిన నిధులు నీ వృధా అయిపోతున్నాయని గ్రామపంచాయతీలు బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దృష్టికి తీసుకున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇవ్వకుండా ఆలస్యం చేసిందని ప్రస్తుతం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిల్లులు ఇవ్వకుండా చేయి చూపించిందన్నారు చూపించిందన్నారు కాబట్టి సత్య రమే నిర్వహించడానికి కావలసిన విధానాన్ని పొందుపరిచి స్థానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ మిశ్ర జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ స్టేట్ కౌన్సిలర్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎస్.కె రహితుల్లా సీనియర్ నాయకులు చీకటి వసంతరావు మెరుగు శేషగిరిరావు. పాల్గొనడం జరిగింది.

# గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలి..



నేటి శుభోదయ బాపట్ల:ది:10-10-2025: ఈతేరుగ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలి.. పరిశుభ్రత విధానంలో లోపాలుంటే సెక్రటరీలపై చర్యలు తీసుకుంటాం.. వర్షాలు పడుతున్న సమయాలలో గ్రామాలలో కార్యదర్శులు అందుబాటులో ఉండి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలి బాపట్ల ఎంపీడీవో బాబురావు , గ్రామ సచివాలయ సెక్రటరీ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 10 :(నేటి శుభోదయ): మాచర్ల మండలం కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ది 10.10.2025న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రధాన సివిల్ జడ్జ్ శ్రీ శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం ను కాపాడుకోవాలని మానసికంగా బలంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు శారీరిక ఆరోగ్యం కూడా సమకూర్తుందని అందువల్ల సకాలంలో భోజనం చేయడం నిద్రపోవటం శరీరం వ్యాయామం చేయటం ద్వారా మానసిక ఆరోగ్యం పొందవచ్చునని చెప్పారు ప్రతి ఒక్కరు ఇప్పుడు సెల్ ఫోన్ లోకి అతుక్కుపోతున్నారని దానివల్ల మానసిక సమస్యలకు రుగ్మతలకు గురవుతున్నారని అవసరమైనప్పుడు తప్ప మొబైల్లో తక్కువగా వినియోగించాలని ప్రతి ఒక్కరు కూడా ప్రశాంతంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు మాచర్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై రమేష్ బాబు , కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాచర్లలో పిన్నెల్లి సోదరుల విచారణ





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 10(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకి చెందిన జంట హత్యల కేసులో వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను రెండోసారి శుక్రవారం మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ షమిముల్లా ఆధ్వర్యంలో విచారిస్తున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..విచారణకు ఇద్దరు సోదరులను అనుమతించారు.



పిన్నెల్లి సోదరుల విచారణ నేపథ్యంలో పట్టణంలో 144 సెక్షన్ను అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎవరూ గుంపులుగా ఉండవద్దని పోలీసులు ఇప్పటికే ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశారు.పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ జంట హత్యల కేసులో మమ్మల్ని అన్యాయంగా ఇరికించారని సుప్రీమ్ కోర్టు ఉత్తర్వ్యుల ప్రకారం పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరు అవుతున్నామని అన్నారు

## ముదునూరి రామరాజు ను పరామర్శించిన రాజ్యసభ సభ్యుడు పిల్లి బోస్



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు తండ్రి రామరాజును రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం ధర్మవరం లో మురళి రాజు స్వగృహంలో పరామర్శించారు. గత కొన్ని రోజులు క్రితం రామరాజు పై రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా అక్రమ కేసు బనాయించిన సంగతి విదితమే. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు మరియు రామచంద్రపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ రామరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ కేసు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంలో ముదునూరి సీతారామరాజు, వైసిపి నాయకులు, శ్రేణులు తదితరులు ఉన్నారు



## కపాస్ యాప్ ను పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిణి యం రాధ



నేలకొండపల్లి, నేటి శుభోదయ : రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కిసాన్ కపాస్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి యం రాధ సూచించారు. శుక్రవారం నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ యాప్తో రైతులకు దళారుల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. కనీస మద్దతు ధర పొందా లంటే ఈ యాప్లో రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయ సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏరోజు సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించాలో వివరాలు తెలుపుతూ సీసీఐ అధికారులు, యాప్ ద్వారా సమాచారాన్ని అందిస్తారన్నారు.ఇలా చేయడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు సీసీఐ కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సిన బాధ తప్పుతుందన్నారు. కేంద్రం ప్రకటించిన క్వింటానికి రూ.8,110లు అందుకునే అవకాశాన్ని సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఈసారి కల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి పత్తి రైతు మద్దతు ధరను అందుకు నేందుకు ఈయాప్ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. పేర్లు నమోదు చేసుకున్న వారే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో తమ సరుకును విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి పత్తి రైతు తన వద్దఉన్న పత్తిని నేరుగా సీసీఐ కేంద్రంలోనే అమ్ముకునేందుకు ఈ కపాస్ కిసాన్ యాప్ను కచ్చితంగా డౌన్లోడు చేసుకోవాలని సూచించారు. రైతుకు సంబంధించి భూమి రికార్డులు, రెవెన్యూ శాఖ అధికారుల ద్వారా ధ్రువీకరించిన పత్తి పంట రికార్డు, ఆధార్ కార్డు వివరాలు ఈ యాప్లో నమోదు చేసుకొవాల్సి ఉంటుందన్నారు. దళారుల ప్రమేయం లేకుండా సీసీఐ సంస్థకు రైతులే నేరుగా పత్తిని అమ్ముకునే విధంగా ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. పత్తి రైతులకు సీసీఐ సంస్త అమలులోకి తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ ఒక సువర్ణావకాశం వంటిదన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో ఏఈవో లు అవినాష్, శిరీష, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, అక్టోబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహించారు.ఈ సందర్భంగా గుడివాడ పరిసర ప్రాంతాల ప్రజల నుండి ఎమ్మెల్యే రాము సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రాధాన్యత ప్రకారం ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వినతులు ఇచ్చిన వారికి అయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్థికపరమైన అంశాలు తప్ప అత్యధిక శాతం సమస్యలను రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియజేశారు.పథకాలు అమలులో ప్రభుత్వ పాలసీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా వేదిక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఒమ్మంగి లో ప్రమాదం కరంగా ఉన్న విద్యుత్ తీగలు..

### పలు గ్రామాల్లో విద్యుత్ కష్టాలు.. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి సబ్ స్టేషన్ పరిధిలో సబ్ ప్లాన్ గిరిజన గ్రామాల్లో ఈ గోకవరం, మెట్టు చింత, ఉల్లి గోగుల బురద కోట, దారపల్లి బాపన్నదార, కొండపల్లి, అలాగే శాంతి ఆశ్రమం ప్లేడర్ పొదురుపాక, పాండవుల పాలెం, బౌరువాక, శరభవరం,



చింతలూరు, శాంతి ఆశ్రమం, వెంకటనగరం, తోటపల్లి, యూజె పురం,వాకపల్లి, పోతులూరు, తదితర గ్రామాల్లో ప్రజలను విద్యుత్ కష్టాలు వేధిస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు సమయపాలన లేకుండా తరచు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈమధ్య ఉత్తరకంచి సబ్ స్టేషన్ విద్యుత్తు సమస్యలు తెలుసుకోవడం కోసం ఫోన్ చేయగా ఫోను కూడా సరిగ్గా పనిచేయడం లేదన్నారు. శాంతి ఆశ్రమం లైన్మెన్ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో లేకుండా జగ్గంపేటలో తన సొంత వ్యాపారంలో నిమగ్నమై ఉంటారని విద్యుత్ సమస్య వస్తే కనీసం ఫోన్ లో కూడా అందుబాటులో దొరకరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే పోతులూరు లైన్మెన్ కూడా సరిగ్గా విధులు నిర్వహించడాని ఇటీవల జగ్గంపేట విద్యుత్ శాఖ అధికారులకు ఆ గ్రామ నాయకులు ఫిర్యాదు చేసిన అతని తీరు మారలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

అలాగే సబ్ ప్లాన్ గిరిజన గ్రామాల్లో ఏ ఒక్క విద్యుత్ ఉద్యోగి లైన్మెన్, జూనియర్ లైన్మెన్లు స్థానికంగా అందుబాటులో ఉండటం లేదని అక్కడి స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తితే వాటిని వినియోగంలోకి తెస్తారో కూడా తెలియని పరిస్థితిలో ఆయా గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### చాలా గ్రామాల్లో చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలు..

మండలంలోని ఒమ్మంగి గ్రామాల్లో పెట్రోల్ బంకు మరియు హైస్కూల్ సమీపంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా పూర్తిగా కిందికి వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారిలో విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతుంటే వాటికి ప్రత్యామ్నాయంగా కర్రలు పెట్టి పైకి ఎత్తాల్సిన బాధ్యత కూడా అక్కడే నివాసం ఉంటున్న ప్రజల మీదే భారంగా ఉంది. చేతికందేలా విద్యుత్ వైర్లు కంటికి కనిపిస్తున్న సంబంధిత శాఖ ఏనాడు పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదు. ఇటీవల విద్యుత్ అధికారుల తీరుపై స్థానిక ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు కూడా జరిగాయి. గిరిజన గ్రామాల్లోని, మండల



గ్రామాల్లోని, పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని గ్రామస్తులు కోరుచున్నారు

## పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం ప్రతినిధి :(నేటి శుభోదయ): పోలవరం ప్రాజెక్టును శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించి, జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు పనుల అమలుపై సంబంధిత అధికారుల నుండి వివరణాత్మక సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మీయ స్వప్నం అని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమైనదని ప్రాజెక్టు పనులు వేగంగా నాణ్యతతో సాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తోందని ప్రజలకు త్వరలోనే ప్రాజెక్టు లాభాలు అందేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. ప్రాజెక్టు పనుల నాణ్యత, వేగం, సాంకేతిక అంశాలపై ఎమ్మెల్యే సూచనలు చేశారు. అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే - చిర్రి



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): జీలుగుమిల్లి జనసేన నాయకుడు నెట్టెం అనిల్ సోదరి వివాహా రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు . అశ్వారావుపేట లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జీలుగుమిల్లి మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు బుచ్చిరాజు, కూటమి నాయకులు పేరాబత్తుల డేవిడ్ రాజ్, వీరాబత్తుల ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల సమాచారం తెలపండి

### సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్



ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: ఏడుగురాళ్లపల్లి సంతలో శుక్రవారం చింతూరు సి ఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సంతకు వచ్చిన ప్రజలతో మమేకమై వివిధ గ్రామాల్లో ప్రజలతో మావోయిస్టుల ఉనికిని పసిగట్టి తమకు తెలపాలని కోరారు.



తెలిపిన వారి పేర్లను గొప్యం గా ఉంచుతామని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరాల గురించి, ట్రాఫిక్ నియమ నిబంధనలు గూర్చి తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నెపంతో ఫోను ద్వారా బెదిరించి చేయు ఆర్థిక నేరాలు, మోసాలు గూర్చి అవగాహన కల్పించారు. ఇతర ఆర్థికంగా జరిగే మోసాల గూర్చి వివరించారు . ఈ సందర్భంగా ఏడుగురాళ్ళ పల్లి సంత మార్కెట్ ఏరియా లోను, సర్వేల గ్రామంలోనూ డ్రోన్ కెమెరాలతో ఏరియాను సర్వే చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ, ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ధ్యానంతో మానసిక ప్రశాంతత



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ అక్టోబర్ 10(నేటి శుభోదయ): మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని కేజీబీవీ మాచర్ల పాఠశాల నందు యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం, యోగా చేస్తే మానసిక ప్రశాంతతతోపాటు ఏకాగ్రత పెరిగి చదువుల్లో ఉన్నతంగా రాణి స్తారని ఆరోగ్య వారో త్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులతో యోగా, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి కవిత మరియు టీచర్స్ సిబ్బంది పాల్గొనడం జరిగినది

## మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డికి మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రామసహాయం సురేందర్ రెడ్డి 94వ జన్మదినాన్ని శుక్రవారం జరుపు కున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిపొంగులేటి పూల బోకే అందజేసి సురేందర్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని ప్రశంసించారు. ఆయన దీర్ఘాయుష్మాన్ కావాలని, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

## బ్లాక్ బెర్రీ పొగాకు సాగు పూర్తి నిషేదం: పోట్ల నరసింహారావు



నేటి శుభోదయ 10 అక్టోబర్ పల్నాడు జిల్లా కారంపూడి : కారంపూడి మండలంలోని రైతులు బ్లాక్ బెర్రీ పొకాగు సాగు చేయవద్దని, ప్రభుత్వం వారు బ్లాక్ బెర్రీ పొగాకు సాగును పూర్తిగా నిషేధించారని మండల వ్యవసాయ శాఖ అధికారి పోట్ల నరసింహారావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయన శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 నుండి రాష్ట్రంలో బ్లాక్ బెర్రీ పొగాను నూరు శాతం నిషేధం చేయటానికి జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. బ్లాక్ బెర్రీ పొగాకు నారును, నర్సరీలను నిషేదించటమైనదన్నారు. వైట్ బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పని సరిగా ఆయా సంస్థల నుండి అగ్రిమెంట్ బాండ్ ను పొందాల్సి ఉంటుందన్నారు. రబి సీజన్లో ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, పెసర, మినుము లేదా చిరు ధాన్యాలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేష్ నాయక్, మండల అధికారులు, గ్రామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ ఆపాలని..

### కోటి సంతకాల సేకరణ కార్యక్రమాల్లో పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యం కు భరోసా కల్పించేందుకు, వైద్య విద్యను పేదలకు అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సరైన విధానం కాదని వైసిపి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని శుక్రవారం పాలకొల్లు నియోజకవర్గ సమన్వయకర్త గుడాల గోపి, భీమవరం నియోజకవర్గం సమన్వయకర్త చిన్ని మిల్లి వెంకట్ రాయుడు, తణుకు నియోజకవర్గంలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో





మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తల ఆధ్వర్యంలో పార్టీ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు నేతృత్వంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను వైసిపి అడ్డుకుంటుందన్నారు. ప్రభుత్వం నిర్మాణం చేపట్టాల్సిన మెడికల్ కాలేజీల్లో ప్రైవేటుపరం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర, జిల్లా మండల స్థాయి నాయకులు, పాల్గొన్నారు

## కాకినాడ జిల్లాలోనే నాలుగు రోజులు పర్యటించనున్న రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్..

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు (నేటి శుభోదయ): శాలివాహన (కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా శాలివాన (కుమ్మరి) సంఘం అధ్యక్షుడు పసలపూడి ప్రసాద్ రావు కోరారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో ఈశ్వర్ తొలిసారిగా ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లాలోని పర్యటించనున్నారని చెప్పారు.11వ తేదీ కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు ఈశ్వర్ చేరుకుంటారని అనంతరం ఆయనకు సంగీయులు ఘన స్వాగతం పలికి చిరు సత్కారం నిర్వహించిన అనంతరం జగ్గంపేట, పెద్దాపురం నియోజకవర్గంలో చేరుకుంటారని తెలిపారు. 12వ తేదీన కాకినాడ రూరల్, కాకినాడ టౌన్ లో పర్యటన అనంతరం కార్పొరేషన్ డైరెక్టర్ బీమా బత్తుల సత్యనారాయణ అభినందన సభ అనంతరం కాకినాడలో ఆత్మీయ సమావేశంలో ఈశ్వర్ పాల్గొంటారని తెలిపారు.13వ తేదీన పిఠాపురం, ప్రత్తిపాడు నియోజవర్గంలు,14వ తేదీన తుని నియోజవర్గంలోనూ ఆయన పర్యటించి కుమ్మరి వృత్తిదారుల సమస్యలు తెలుసుకోవడంతోపాటు, ఆత్మీయ సమావేశాలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పర్యటనను కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పసలపూడి ప్రసాదరావు కోరారు.

## కోటి సంతకాల సేకరణ ప్రజా ఉధ్యమాన్ని విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి తోట నరసింహం పిలుపు



గోకవరం నేటి శుభోదయ: రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రై వేటీకరణ చేసే ప్రయత్నాలను నిరాకరిస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉధ్యమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మంత్రి తోట నరసింహం పిలుపునిచ్చారు. ఈ మేరకు జగ్గంపేట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన కోటి సంతకాల ప్రజా ఉధ్యమం పోస్టర్లను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మెడికల్ కళాశాలలు ప్రై వేటీకరణ కాకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం నుంచి ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, పార్టీ నాయకులు దాసరి చినబాబు, సమ్మెటి నాని, నరాలశెట్టి నర్శయ్య, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, తోలేటి రాంప్రసాద్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో పిలుపుమేరకు పాఠశాలల్లో బోధనేతర పనుల బహిష్కరణ



గోకవరం నేటి శుభోదయ: మితిమీరిన బాధనేతర కార్యక్రమాల వలన బోధన సమయం హరించుకుపోవడమే కాకుండా ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు ఉంటున్నాయని ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. పాఠశాలల్లో బోధనకు మాత్రమే పూర్తి సమయాన్ని వెచ్చిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా కార్యక్రమాలు ఉండాలని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య బోధనేతర పనులను అక్టోబరు 10వ తేదీ నుండి బహిష్కరించడం జరుగుతుందని తెలిపిరి. ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పనులు మరియు పరీక్షల నిర్వహణ వంటి అవసరమైన పనులు మాత్రమే తప్ప బోధ నేతర పనులకు చెందిన అన్ని ఆన్లైన్ పనులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో ప్రతినిధులు ప్రకటించిరి. దీనికి సంబంధించిన మెమోరాండంను రాష్ట్రంలో అన్ని ఎంఆర్సి కేంద్రాల్లో ఎంఈఓ కు ఇచ్చే దానిలో భాగంగా ఈరోజు గోకవరం మండల విద్యాశాఖ అధికారి ఎం. చిమ్మరాజు దొర కు ఫ్యాప్టో సభ్యులు మెమోరాండమును సమర్పించిరి. ఈ కార్యక్రమంలో ఫ్యాప్ తో సభ్యులు కె .నాగభూషణం, ఎం. ప్రేమ కుమార్, పంతం త్రిమూర్తులు, ఎస్. కుమార్, శర్మ, నాగేంద్ర, బి. అప్పారావు, కె. శ్రీనివాస్, మక్బూల్ బాషా, విశ్వనాథ్, పి. బాలుదొర, వల్లభ తదితరులు పాల్గొన్నారు

## బాలుర పాఠశాలను పరిశీలించిన కేంద్రీయ విద్యాలయ అధికారులు



మాచర్ల ఆర్సి ఇంచార్జి అక్టోబర్ 10:(నేటి శుభోదయ): మాచర్ల పట్టణంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ ఏ. ఐస్రాయిల్ బృందం పర్యటించింది. బాలుర ఉన్నత పాఠశాలలో తాత్కాలికంగా విద్యాలయం నడిపేందుకు తరగతి గదులను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం బృందంలోని సభ్యులు ఆదిశేష శర్మ, విజయ్ కుమార్లతో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మించి తలపెట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## కోరుకొండ నిషేధిత భూముల సమస్యలు పరిష్కారం కోసం 'రుడా' చైర్మన్ 'బొడ్డు' ను కలిసిన సీనియర్ ఉద్యమకారుడు, డాక్టర్ 'కుంచే వెంకటరమణ..

### రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారం కోసం గతంలో 50 రోజులకు పైగా నిరాహార దీక్ష చేసిన ఉద్యమకారుడు 'డాక్టర్ కుంచె'.. ఆయన వెంట బాధ్యత రైతులు, కోరుకొండ గ్రామస్తులు..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రాంతానికి చెందిన నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. అజాతశత్రువు, నిస్వార్థ ఉద్యమకారుడు, డాక్టర్ కుంచే వెంకటరమణ శుక్రవారం రాజానగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా ఈ ప్రాంతంలో ఉన్న రైతులు, స్థానికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్ లేక రైతులు, ప్రజలు, గ్రామస్తులు అనేక సమస్యలను అనుభవిస్తున్నారని తెలియజేశారు. అంతేకాకుండా అవగాహన లేకుండా గత ప్రభుత్వం కాలంలో తీసుకున్న అసమర్ధ నిర్ణయాలను, ఆదేశాలను వెంకటరమణ చౌదరికి వివరించారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రైతులు, ప్రజలు, వందలాది కుటుంబాల వారి భవిష్యత్తు



ఆధారపడి ఉంటుందని డాక్టర్ వెంకటరమణ వివరించడం జరిగింది. ఈ విషయంపై బొడ్డు వెంకటరమణ చౌదరి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అందరికీ శుభవార్త అందుతుందని తెలియజేసినట్లు సమాచారం. స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తో కలిసి ప్రభుత్వం దృష్టిలో ఇప్పటికే పెట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు, గ్రామస్తులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు ఆహారపదార్థాలు వాటర్ బాటిల్స్ పంపిణీ



మంథని, అక్టోబర్-10, నేటిశుభోదయ: గోదావరి అర్బన్ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ధనంజయ్ తంబేకర్ జన్మదినం పురస్కరించుకుని మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ నాగుల రమేష్ ఆధ్వర్యంలో గురువారం మంథని లో నిరుపేద వృద్ధులకు ఆహారపదార్థాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ.... తమ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ధనంజయ్ తంబేకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని, ఇంకా భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది, గోదావరి అర్బన్ (లీగల్ అడ్వైసర్ ) బోట్ల ఆంజనేయులు, గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది లక్కాకుల శంకర్, ఆఫీసర్లు కె.శిరీష , కె గణేష్ , కె సాయిరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బందిని పలువురు అభినందించారు.

## అయోధ్య మందిర నిర్మాణం పూర్తి.. నవంబర్ 25న జెండా ఎగురవేయనున్న మోడీ..

**న్యూఢిల్లీ,:** అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం నవంబర్ 25తో ముగియనుంది. ఈ సందర్భంగా అయోధ్య ప్రధాన ఆలయంపై జెండాను ఎగురవేయడానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాని నరేంద్రమోడీని అధికారికంగా ఆహ్వానించింది. ఈ వేడుకలు రామాలయం నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెబుతాయి. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా మాట్లాడుతూ, ప్రధానమంత్రి "సూత్రప్రాయంగా తేదీని అంగీకరించారు" అని, ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొనడానికి ఇప్పటికే సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, రామ భక్తుల కోసం ఈ ఆలయం పూర్తి స్థాయిలో సంసిద్ధతతో ఉందనే విషయాన్ని సూచించడానికి, హిందూ సంప్రదాయంలో పవిత్ర చిహ్నమైన ఆలయ జెండాను ప్రధాని మోడీ ఎగురవేయనున్నారు. 2022లో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తికావడంతో ప్రారంభమైన దశల వారీ నిర్మాణ పనులకు ఈ వేడుకలు ముగింపుగా నిలుస్తాయి. పెద్ద కాంప్లెక్స్ లోపల 14 చిన్న దేవాలయాలు ఉన్నాయని, అవన్నీ పూర్తయ్యాయని, త్వరలో ప్రజలకు తెరవబడతాయని మిశ్రా ధృవీకరించారు. పార్కోటా (బయటి సరిహద్దు), పరిక్రమ సముదాయం కూడా పూర్తయ్యాయని ఆయన చెప్పారు. ఆలయం పూజల కోసం తెరిచినప్పటి నుంచి ఏడు కోట్ల మంది భక్తులు శ్రీరాముల వారిని దర్శించుకున్నట్లు వెల్లడించారు. నవంబర్ 25న జరిగే వేడుక జాతీయ ఐక్యత, భక్తి విశ్వాసాలకు, భారతదేశ చరిత్రలో చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఓ అధ్యాయానికి ముగింపు పలకనుంది.

# గాజాలో శాంతివీచిక!

రెండేళ్ల నుంచి అవిచ్ఛిన్నంగా క్షిపణులు, బాంబుల వర్షంతో కంటిమీద కునుకు లేకుండా గడిపిన గాజా ఇకపై గుండెల నిండా ఊపిరి పీల్చుకోనుంది. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం ఆగిపోయిందనీ, ఇరు పక్షాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయనీ, శాంతి ప్రణాళికలో ఇది తొలి దశ అనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గమనిస్తే పూర్తిస్థాయి శాంతి స్థాపనకు మరికొంత సమయం పట్టొచ్చని స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత హడావిడిగా సంధి కుదిరినట్టు ప్రకటించటం వెనక శుక్రవారం ప్రకటించబోయే నోబెల్ శాంతి బహుమతికి అర్హత సాధించటం కోసమేనని అందరికీ తెలుసు. ట్రంప్ అందుకు అర్హుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫార్సు చేస్తున్నారు. తమ భూభాగంలోకి చొరబడి 2023 అక్టోబర్ 7న 1,100 మంది పౌరులను హతమార్చి, 251 మందిని అపహరించుకుపోయిన హమాస్ దుందుడుకు చర్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ 24 నెలల పాటు గాజాపై నిప్పుల వాన కురిపించింది. ఏ క్షిపణి ఎక్కడ పడుతుందో, ఏ బాంబు ఎవరి ప్రాణం తీస్తుందో తెలియక గాజా వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు. జనావాస ప్రాంతాలన్న ఇంగిత జ్ఞానం లేకుండా క్షిపణులు ప్రయోగించటం, ఆకాశాన్నంటే అపార్ట్‌మెంట్లు క్షణంలో కూలి శిథిలాల గుట్టగా మారటం ప్రపంచ ప్రజలంతా చూశారు. కనీసం ఇద్దరో ముగ్గురో మరణించని కుటుంబం లేదు. కొన్ని కుటుంబాలైతే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. మధ్యలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాలు... ఇజ్రాయెల్ ఉల్లంఘనల వల్ల పెద్దగా ఉపశమనం ఇచ్చింది లేదు. దీన్ని యుద్ధం అనడం ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని కప్పిపుచ్చే యత్నమే అవుతుంది. బలాబలాల్లో ఎంత వ్యత్యాసం ఉన్నా రెండు దేశాల మధ్య పరస్పరం కొన సాగే ఘర్షణల్ని యుద్ధం అంటారు. ఇక్కడ జరిగిందంతా వేరు. ఇజ్రాయెల్ లోపాయకారీ మద్దతుతో ఎన్నికల ద్వారా అధికారం చేజిక్కించుకుని గాజా ప్రజలపై పెత్తనం సాగిస్తూ, పాలస్తీనా అథారిటీని బేఖాతరు చేస్తూ వచ్చిన హమాస్ ఉన్నట్టుండి ఉగ్రవాద దాడికి పూనుకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో అధికారిక లెక్కల ప్రకారమే 67,183 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు.



మరో 1,69,841 మంది గాయాల పాలయ్యారు. వైద్య సిబ్బంది, పాత్రికేయులన్న విచక్షణ లేకపోగా, చాలా సందర్భాల్లో వారిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యాలు హతమార్చటం ఆధునిక చరిత్రలో కనీవినీ ఎరుగనిది. దాడులు ఆగుతాయంటున్నారు గనుక శిథిలాల తొలగింపు మొదలవుతుంది. అప్పుడు గానీ మృతుల అసలు సంఖ్య ఎంతో తెలియకపోవచ్చు. ఇప్పటికీ ఆచూకీ తెలియనివారు వేలల్లో ఉన్నారు. ఇజ్రాయెల్ ఘాతుకాల వెనక జాత్యహంకారం స్పష్టంగా కనబడుతుండగా, ఆ దుండగాన్ని ధర్మబద్ధంగా వ్యతిరేకించినవారిని యూదులపై వివక్ష ప్రదర్శిస్తున్నవారిగా జమకట్టి వేధించటం, విశ్వవిద్యాలయాల్లోకి పోలీసులు చొరబడి అరెస్టులు చేయటం ట్రంప్ నైజానికి అద్దం పడుతుంది. గాజాలో హమాస్ ఒక్కటే లేదు. పాలస్తీనా విమోచన కోసం పోరాడే సంస్థలు డజను వరకూ ఉన్నాయి. ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి పోలేదు. గాజాలోనే ఒక హద్దు నిర్ణయించుకుని ఆగింది. ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఎంతవరకూ గౌరవిస్తుందో తెలియదనీ, ఒప్పందంలోని చాలా క్లాజులు అస్పష్టతతో ఉన్నా కేవలం ట్రంప్ హామీని నమ్మి సమ్మతించామనీ ఆ సంస్థల ప్రతినిధులు చెబుతున్న తీరు గమనార్హం. ట్రంప్‌కు నోబెల్ వస్తే తప్ప ఈ ఒప్పందం సజావుగా ముందుకు పోదు. రెండో దశ చర్చల్లోనే అసలు అంశాలు ప్రస్తావనకొస్తాయి. అప్పుడు మరణమో, శరణమో పాలస్తీనా సంస్థలు తేల్చుకోక తప్పదు. ట్రంప్‌కు పురస్కారం లభిస్తే గాజా వాసులకు ఉన్నంతలో గౌరవప్రదమైన పరిష్కారం దొరకొచ్చు. రాకపోతే పరిణామాలు వేరుగా ఉండే అవకాశం ఉంది. అయితే నరమేధాన్ని కొనసాగించటం ఇక సాధ్యపడకపోవచ్చు. ఎందుకంటే హమాస్ చెరలోని బందీలంతా విడుదలయ్యారు. అటు ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా పౌరులు దాదాపు 2,000 మంది విడుదలవుతున్నారు. గాజా విషయంలో ఐక్యరాజ్య సమితిలో అమెరికా, ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయిన కొన్ని రోజులకే ఆ రెండు దేశాలూ తమకేం పట్టనట్టు ఈ శాంతి ఒప్పందం సాధించటం ఒక వైచిత్రి.

# ప్రజా సేవకుడు... పార్టీ విధేయుడు

ధైర్యమే అధైర్యపడి తలవంచింది. చైతన్యం అచేతనమైంది. ధైర్యం అనే పదానికి గుర్తుగా ఉన్నటువంటి మనిషి కాలంతో ప్రయాణించలేక ఆగిపోయాడు. తనను అభిమానించే లక్షలాదిమంది అభిమానులను వదిలేసి వెళ్లిపోయాడు. 73 సంవత్సరాల వయస్సులో ఇంకా గడపాల్సిన జీవితం ఉన్నా, కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, మాజీ మంత్రిగా, ఐదుసార్లు శాసన సభ్యునిగా, తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలే కాకుండా ఉమ్మడి నలగొండ, ఖమ్మం జిల్లాల్లో అశేష జనాదరణ పొందిన రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి మరణించటం అత్యంత విషాదకరం. ఎన్నో కుటుంబాల తీరుగా మా కుటుంబం కూడా దామోదర్ రెడ్డికి అత్యంత సన్నిహితమైనది. నేను బహుశా 4వ లేదా 5వ తరగతిలో చదువుతున్న వయస్సులోనే మొట్టమొదటిసారిగా దామోదర్ రెడ్డిని నా స్వగ్రామమైన కుక్కడంలో చూడటం జరిగింది. మరిన్ని కనుగొనండి ఫోటోగ్రఫీ పరికరాలు సినిమా రివ్యూ బ్లాగులు ఆధ్యాత్మిక పుస్తకాలు జ్యోతిష్య సేవలు స్థానిక వార్తలు వీడియో వార్తలు లైఫ్ స్టైల్ తెలంగాణ న్యూస్ సినిమా వార్తలు ఆంధ్రప్రదేశ్ వార్తలు మా ఊరికి వచ్చినప్పుడల్లా మా నాన్న కోసం మొట్టమొదలు మా ఇంటికి వచ్చేవాడు, దూరంగా కూర్చుని ఏవో రాజకీయాలు మాట్లాడుతుండేవారు, ఆ పల్లెటూరే ఒక ప్రపంచంగా ఉండేటువంటి ఆ రోజుల్లో, కాంగ్రెస్ పార్టీ పాటలతో, మూడు రంగుల జెండాలతో, ఒక జీపు, ఆ జీపు వెనుక వందలాదిమంది కార్యకర్తలు, మా ఇంటి ముందుకు వచ్చి ఆగేది. తెల్లటి దుస్తుల్లో, మెరుపులా మెరుస్తూ, విశాలమైన హాసంతో, గంభీరమైన స్వరంతో, భుజానికి ఒక నల్లటి సంచితో దామోదర్ రెడ్డి ఆ జీపులో నుంచి దిగివచ్చి వెళ్ళిన తర్వాత ఉరుములతో మెరుపులతో కూడిన భారీ వర్షం వచ్చి ఆగిపోయినట్టుండేది. గ్రామానికి నాయకుడు రావడం అంటే ఆ చిన్న ప్రపంచం పెద్ద దేశంతో కలిసినట్టే. జెండాలు, నినాదాలు, ప్రభుత్వం అనే పదం నా మనసులో నేను కూడా భారతదేశంలో భాగమే అనే భావం కలిగించేవి. ఎంఎల్ఏ, ఎన్నికలు, పార్టీలు, ఓట్లు లాంటి పదాలు విని ప్రజాస్వామ్యం పట్ల ఎవ్వరు చెప్పకుండానే నాలాంటి చిన్న పిల్లలకు కూడా తెలిసిపోయేది. పుస్తకాలలో చదువుకోకుండానే వచ్చే జ్ఞానం అది. దామోదర్ రెడ్డి రాజకీయ ప్రయాణమంతా నిశ్శబ్దమైనదైనా నిరంతర కృషితో సాగింది. రోజుకు, పూటకు ఒక పార్టీ మారే ఈరోజుల్లో తను నమ్మిన సిద్ధాంతాన్నీ, కాంగ్రెస్ పార్టీని చివరి శ్వాసవరకు వదిలిపెట్టకుండా ఉన్న అతి కొద్దిమంది నాయకులలో దామోదర్ రెడ్డి అగ్రగణ్యులు. ప్రత్యేక తెలంగాణ కోసం అసెంబ్లీలో గొంతు ఎత్తినా, శ్రీరామ్ సాగర్ రెండవ దశ నీళ్ల కోసం పోరాటం చేసినా, ప్రతిపక్షంలోఉన్నా, పాలక పక్షంలో ఉన్నా, ఐదుసార్లు ఎంఎల్ఏగా, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో





మంత్రిగా పనిచేసినా, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు చేసినా, కమ్యూనిస్టు పార్టీ, తెలుగుదేశం పార్టీ, తర్వాత టిఆర్ఎస్‌తో రాజకీయ యుద్ధం చేసినా, ఆయన అన్నీ కాంగ్రెస్ పార్టీలోనే ఉండి పార్టీ జెండాను పట్టుకుని సుమారు 40 సంవత్సరాలు పోరాటం చేశారు. గ్రామీణ తెలంగాణ మట్టి నుంచి ప్రజాసేవ పథంలో ఆయన ప్రారంభించిన ప్రయాణం డబ్బు సంపాదనకో, పదవీ కాంక్షతోనో కాకుండా, రాజకీయాలు అంటే కేవలం అధికారం కాదు, సేవ చేయడం అనే బాధ్యత కూడా అని పూర్తిగా నమ్మిన వ్యక్తి రాంరెడ్డి దామోదర్ రెడ్డి. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తలు వ్యాపార వార్తలు ఇ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ ఆంధ్రప్రదేశ్ వార్తలు సినిమా ప్రీమియర్ టిక్కెట్లు స్థానిక వార్తలు క్రీడా పరికరాలు వ్యాపార సలహా సేవలు క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు జిల్లా వార్తలు ఖమ్మం జిల్లా పాత లింగాల గ్రామంలో పుట్టిన దామోదర్ రెడ్డి నలుగురు అన్నదమ్ములు, అతని అన్నగారైన కీర్తిశేషులు శ్రీరామ్ రెడ్డి వెంకట్ రెడ్డి కూడా సుజాతనగర్ అసెంబ్లీ నుంచి నాలుగు సార్లు ఎంఎల్ఏగా ఎన్నికై మంత్రిగా కూడా పని చేశారు. 1994 ఎన్నికలలో రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే ఇండిపెండెంట్ సభ్యునిగా అసెంబ్లీకి ఎన్నికై మొత్తం నల్గొండ జిల్లాలోనే ఏకైక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యునిగా కొనసాగారు. సూర్యాపేట, తుంగతుర్తిలోని అనేక కుటుంబాలకు, మా కుటుంబానికీ దామోదర్ రెడ్డి కేవలం ఎంఎల్ఏ కాదు, కుటుంబ సభ్యుడే. మా తండ్రి వేముగంటి సుధాకర్ రావు, ఆయనతోపాటు జీవితాంతం కాంగ్రెస్ పార్టీకోసం పనిచేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. పంతులుగారు అని ప్రేమగా, ఆప్యాయంగా మా నాన్నను ఆయన పిలిచేవారు. ఆ బంధం నాకు చిన్నప్పటినుంచే రాజకీయ విశ్వాసం కాదు, మంచి నాయకత్వంపై విశ్వాసం అనే పాఠాన్ని నేర్పింది. దామోదర్ రెడ్డి నిస్వార్థంగా ప్రజల కోసం శ్రమించారు, కాంగ్రెస్ పార్టీకి నమ్మకంతో పనిచేశారు, గౌరవంగా ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ విలువలను ముందుకు తీసుకెళ్లడం అతని ఆశయాలను నమ్మిన ప్రతి ఒక్కరి బాధ్యత.

# చిత్తశుద్ధి లేని శివపూజలేల?

జాతిపిత గాంధీ గౌరవం తగ్గించడానికో లేదా పౌరులను తప్పు పట్టడానికో కాదు గాని ఈసారి గాంధీ జయంతి, విజయదశమి నువ్వా నేనా అన్నట్లు రెండూ ఒకే రోజున వచ్చి అందరినీ ఇరకాటంలో పెట్టాయి. ఒకటి జాతి పండుగ, రెండోది జనులకు ఇష్టమైన పర్వదినం. ప్రభుత్వ పెద్దలు గాంధీకి శ్రద్ధాంజలి ఘటించగా, జనం నోటికి పండుగ రుచులను అందించడానికి పక్కదారులు తొక్కారు. షరా మామూలుగా ప్రభుత్వ అధికారులు అక్టోబర్ 2 న లిక్కర్ షాపులకు డ్రై డే అంటూ, మాంసం దుకాణాలు తెరవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఇక ఆ రోజు ప్రజలు, వ్యాపారులు వ్యవహరించిన తీరు దాయలేని సత్యమే. నిషేధిత ఉత్తర్వులున్నా దసరా పండుగను మద్యం, మాంసంతో ఉల్లాసంగా జరుపుకోవాలనుకొన్న వారికి లోటేమి రాలేదు. చాలా మంది ముందు జాగ్రత్తగానే అన్నింటిని సమకూర్చుకున్నారు.అందుకు మార్కెట్ కూడా వారికి పూర్తిగా సహకరించింది. అక్టోబర్ 2 నాడు లిక్కర్ షాపులు షట్టర్ ఎత్తకున్నా మద్యప్రియుల దసరా సంబరాలకు ఇబ్బందేమీ కలగలేదు. ముందే కొనుక్కున్నా చెడిపోయే వస్తువు కాదు కాబట్టి కావలసినన్ని బాటిళ్లను మూడు రోజుల ముందుగానే ఇంట్లోకి చేరవేసుకున్నారు. గాంధీ జయంతి రోజు అమ్మడం తప్పు కానీ, సేవించడం తప్పు కాదు అన్నట్లుగా డ్రై డే కొనసాగింది. ముందే ఎక్కువ మొత్తంలో మద్యం సీసాలు కొనేసి దసరా, గాంధీ జయంతి రోజున చాటుమాటుగా డబుల్ రేటుకు అమ్మి లాభపడ్డవారు కొందరు. డ్రై డేకి ముందు నాలుగు రోజుల్లో రూ. 800 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయని మన ఎక్సయిజ్ శాఖ ప్రకటించింది. సెప్టెంబర్ 26 నుంచే మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయట. గత సెప్టెంబర్ నెలతో పోల్చితే ఈసారి రూ. 200 కోట్ల అమ్మకాలు పెరిగాయట. ఇక మటన్, చికెన్ విషయానికొస్తే ఆ దుకాణాలు అక్టోబర్ 1 నాడు పగలు, రాత్రి అనకుండా అమ్మకాలు సాగిస్తూ తెల్లవారి 2 నాడు ఉదయం నాలుగు గంటల దాకా తెరిచి ఉంచి నిరాటంకంగా బేరాలు జరిపాయని వార్తలు వచ్చాయి. జయంతి రోజున కూడా చికెన్ షాపులు ఒక్కో కోడిని కోసుకుంటూ సేల్స్‌కి ఇబ్బందిరాకుండా చూసుకున్నారు. ఊర్లలో సొంతంగా గొర్రెలను తెచ్చినవారు తెల్లారేలోపే కోసి కుప్పలువేసి అమ్మేసుకున్నారట. పైగా ఇదే సందు అన్నట్లు రేట్లు






కూడా పెంచేశారని తెలుస్తోంది. ఇక చెప్పేదేముంది? ప్రభుత్వం ఉత్తర్వులు అమలు చేస్తున్నట్లు లిక్కర్, నాన్ వెజ్ షాపులకు బంద్‌ఫ్లెక్సీలు రెపరెపలాడుతుండగా దసరా పండుగ మందు, మాంసంప్రియుల ఇష్టానుసారంగా ముగిసింది. మున్సిపల్‌శాఖ కూడా అటు గాంధీ జయంతి, ఇటు దసరా పండుగ దిగ్విజయంగా సాగేలా తోడ్పడింది. ఈ సఫల వైఫల్యం గురించి పత్రికలు, చానళ్ళు నోరు మెదపకున్నా సోషల్ మీడియాలో బాగానే హల్‌చల్ సాగింది. అసలు మాంసం తినడం నేరం కానప్పుడు గాంధీ జయంతి రోజున ఎందుకు తినవద్దు అనే దిశగా చర్చసాగింది. గాంధీ అహింసావాదానికి, దేశంలో 90% ప్రజల ఆహారమైన జంతు మాంసానికి సంబంధమేమిటనే ప్రశ్నలు వస్తున్నాయి. గాంధీ ఆచరించిన అహింస సిద్ధాంతం రక్తం చిందకుండా, హింస ద్వారా కాకుండా, సత్యాగ్రహం ద్వారా సమాజంలో మార్పుతేవాలి అని నమ్మేది. ఐక్య రాజ్యసమితి 2007లో గాంధీ పుట్టిన రోజును 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా ప్రకటించింది. అహింస మానవీయతకు మారుపేరే. భూతదయ మనిషి లక్షణం. సాటి ప్రాణులకు హాని తలపెట్టకూడదు. అయితే మాంసాహారం అనాదిగా మనిషి జీవితంలో భాగమైంది. ప్రపంచవ్యాప్తంగా జంతుమాంసం వినియోగమవుతోంది. ఆహారం కోసమే జంతువులను పెంచి, అవసరానికి ఆరగిస్తున్నారు. ఇప్పుడది పెద్ద పరిశ్రమ, ఎందరికో జీవనోపాధి. జనాభాలో నాన్‌వెజ్ తినేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఎంతగా అంటే గాంధీ కోసం ఒక్క రోజు తినకుండా ఉండలేనంత. గాంధీ జయంతి రోజును దేశంలోని మిగతా ప్రాంతాలు, రాష్ట్రాలు జరుపుకుంటున్న, ఆచరిస్తున్న తీరు భిన్నంగా ఉంది. అక్టోబర్ 2న జాతీయ స్థాయిలో డ్రై డే పాటిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో మద్యం, మాంసం నిషేధం కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో మటన్ షాపులు మూసిఉంటాయి. ఢిల్లీలో మాంసం అమ్ముతారు. మాంసాహార అమ్మకాల నిషేధం అనేది రాష్ట్రాల స్థానిక పురపాలికలు తీసుకొనే నిర్ణయం. ఏ కారణంగానైనా మున్సిపాలిటీలు తమ పరిధిలో నాన్‌వెజ్ అమ్మకాలను నిలిపివేయవచ్చు. కోళ్లకు, గొర్లకు వ్యాధులు సోకినప్పుడు కూడా ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇలాంటి నిషేధాలు ప్రకటిస్తుంటాయి. కృష్ణాష్టమి, మహావీర్ జయంతి రోజుల్లో కూడా మాంసం అమ్మకాలు ఆపేశాయి.అలా గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా మద్య నిషేధంఉన్నా నాన్‌వెజ్ అమ్మకాల విషయంలో ఏకరూపత లేదు. పండుగలు, ప్రజల మధ్యన గాంధీని నిలబెట్టి ఆయన సిద్ధాంతాలకు ఇలా అగ్నిపరీక్ష పెట్టకుండా ప్రభుత్వాలు మార్పులు తేవాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620